## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:320 | ఆదివారం జూన్ 22 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర

## విశాఖ తీరంలో లక్షలాదిగా యోగాసనాలు
## ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోడీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొనడంతో ఈ కార్యక్రమం ప్రతిష్ట మరింత పెరిగింది. పదేళ్లుగా ప్రపంచ ప్రజలందరూ జరుపుకుంటున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 11వ ఏడాది కార్యక్రమం ఈసారి ఏపీకి ప్రతిష్టాత్మకమైంది. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా విశాఖ వేదికగా యోగాడే జరిగింది. 2లో




## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక

- విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం
- ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు వుసిన ప్రధాని
- యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య

విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు.
విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. 2లో



## ఆరు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.7,770.83 కోట్లు జమ

రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధుల జమ కొనసాగుతోంది. ఇవాళ 9 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి.



02

## 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య



మిగతాది 2లో

## దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

### నాడు అన్ని కంపెనీలను సులువుగా అనుమతులు
### దేశంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉంది : కేటీఆర్



స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. పేజి 2లో

## హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్‌ట్యాపింగ్



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

02

## ఎన్ని కుట్రలు చేసినా రేవంత్‌రెడ్డికి తలవంచం :



02

## రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ

రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్నదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు.

02



## రాష్టంలో నడుస్తున్నది రైతు రాజ్యం కాదు.. బేడీల రాజ్యం: హరీశ్‌రావు

కేసీఆర్ పాలనలో అందరికీ రైతుబంధు వచ్చిందని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.

02



# సంపాదకీయం

## అంకెలు ఆమోదించని అచ్ఛేదిన్

'మోదీ పాలనపై సామాన్యుని సణుగుడు' (జూన్ 14, 'పళని పలుకు') అంకెల్లో ఎలా ప్రతిబింబిస్తుందో చూద్దాం. నిర్దుష్టమైన, నిరూపించదగిన డేటాపై నాకు మక్కువ ఎక్కువ. యదార్థాలను నొక్కి చెప్పేందుకు అంకెలను ప్రస్తావిస్తే చాలా మంది పాఠకులు నొసలు చిట్లించుకోవడం కద్దు. విద్యావంతులు సైతం అంకెలతో కూడిన డేటాను అయిష్టపడతారు. ఒక ఆర్థిక వ్యవస్థ వాస్తవ దృశ్యాన్ని పదాల కంటే అంకెలే సత్యసమ్మతంగా స్పష్టం చేస్తాయని నేను సునిశ్చితంగా విశ్వసిస్తాను.

ప్రజల సంక్షేమమే సుపరిపాలనకు అంతిమ గీటురాయి అయినప్పుడు ఈ ప్రశ్న అనివార్యం: 'ఒక వ్యక్తికి కూడు, గూడు, గుడ్డ, విద్య, ఆరోగ్య భద్రత, రవాణా, కుటుంబ వేడుకలు, వినోద విహారాలు ఇత్యాది నిత్యావసరాలకు సరిపడా ఆదాయమున్నదా?' (ఈ రోజుల్లో నిత్యావసరాలుగా భావిస్తున్న ఇతర వ్యయాలను నేను పరిగణనలోకి తీసుకోలేదు). ఈ వ్యయాలపై ప్రామాణికమైన సమాచారం 'గృహ వినియోగ వ్యయ సర్వే' (హెచ్‌సీఈఎస్)లో లభిస్తుంది.

నా దృష్టిలో ఆదాయం కంటే వినియోగ కొలమానా (మెట్రిక్ ఆఫ్ కన్సంప్షన్)లే సగటు కుటుంబ జీవన ప్రమాణాలు, నాణ్యతను నిర్ధారిస్తాయి. చివరి హెచ్‌సీఈఎస్‌ను 2023%–%24లో నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 2,61,953 కుటుంబాల (1,54,357 గ్రామీణ, 1,07,596 పట్టణ) నుంచి ఆయా వినియోగ వ్యయాలకు సంబంధించిన వివరాలు సేకరించారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక

మొదటిపేజీ తరువాయి

లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు



జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ... 'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది.

గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు' అని మోదీ అన్నారు. 'ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు' అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. 'యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## పంపు కొండప్ప మరోసారి రాప్తాడు మండల టీడీపీ కన్వీనర్‌గా ఏకగ్రీవ ఎన్నిక

జనసముద్రం న్యూస్ , రాప్తాడు మండలం , జూన్ 22

తెలుగుదేశం పార్టీ రాప్తాడు మండల కన్వీనర్ గా పంపు కొండప్ప రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పరిటాల సునీతమ్మ ఆశీస్సులు, అలాగే మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళి ఆశీస్సులతో కొండప్ప కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టారు.



ఈ సందర్భంగా ఆయనకు ఆర్థిక శుభాకాంక్షలు తెలుపుతూ కురుబ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బండి ప్రసాద్, చిత్ర ఈశ్వరయ్య, దేవర కుమార్ పాల్గొని అభినందనలు తెలిపారు.పార్టీ బలపడ్డేలా పని చేస్తానని, కార్యకర్తలతో కలిసి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన కన్వీనర్ కొండప్ప తెలిపారు.

# రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ

మొదటిపేజీ తరువాయి

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టు చాలా దారుణమని మండి పడ్డారు. ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసులతో వేధిస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. విదేశాల నుంచి వస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని తప్పుపట్టారు. మనోజ్ రెడ్డి అనే వ్యాపారిని బెదిరించిన కేసులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వరంగల్ సుబేదారి పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేశారు. అనంతరం వరంగల్‌కి తరలించారు. ఎమ్మెల్యే తరచూ బెరదింపులకు దిగుతున్నాడని, రూ.50 లక్షలు ఇవ్వాలని బెదిరిస్తున్నారని మనోజ్‌రెడ్డి భార్య కట్టా ఉమాదేవి హనుమకొండ సుబేదారి పోలీసులకు ఏప్రిల్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై 308(2), 308(4), 352 బీఎన్‌ఎస్ సెక్షన్ల కింద సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

మొదటిపేజీ తరువాయి

ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ–హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు. కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు. వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు. బటర్ ఫ్లై ఎఫెక్ట్ గురించి చెప్పుకున్నట్టే కేసీఆర్ ఎఫెక్ట్ గురించి కూడా చెప్పుకోవాలి. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుంది అనడానికి తెలంగాణ విజయగాథనే నిదర్శనం. కోటి ఇండ్లకు శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ ఒకటి. 80 మీటర్ల సముద్ర మట్టం నుంచి 618 మీటర్లకు నీటిని తీసుకెళ్లే ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఇన్ లాండ్ ఫిషరీస్‌లో తెలంగాణ నెంబర్ వన్. పారిశ్రామిక అవసరాల కోసం తగినంత నీటిని అందుబాటులో ఉంచిన రాష్ట్రం తెలంగాణ. కేసీఆర్ హయాంలో ఫ్లోరోసిస్ పూర్తిగా నిర్మూలించబడింది. హైదరాబాద్ లాంటి నగరానికి నీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారాన్ని కేసీఆర్ చూపించారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు ప్రతినిధిగా మీ భాగస్వామ్యం కోసం వచ్చాను. మనం కలిసి అద్భుతాలు చేయవచ్చు. తెలంగాణకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని నేను బలంగా నమ్ముతున్నాను. ఈ ప్రపంచానికి ఇండియానే భవిష్యత్తు. తెలంగాణ తన విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

బూర్గంపాడు ఘటన అనుమానుషం

బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళలపై దాడి అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. బూర్గంపాడు ఘటన సీఎం ఆలోచనలకు అద్దం పడుతోందన్నారు. సీఎంగా అలాంటి వ్యక్తి ఉంటే రాజ్యాంగం ఎక్కడ అమలవుతుంది..? దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చే హామీ ఇదేనా..? దేశ మహిళలకు ప్రియాంకా గాంధీ ఇదే గౌరవం కోరుకుంటున్నారా..? మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతున్న సమానత్వం ఇదేనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

## 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య

మొదటిపేజీ తరువాయి

అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశాల్లో విద్యనభ్యసించేందుకు ఇక నుంచి ఏడాదికి 500 మందికి అవకాశం కల్పించనున్నారు. అందుకు సంబంధించిన ఫైలుపై తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, గిరిజన అభివృద్ధి, దివ్యాంగుల, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ తొలి సంతకం చేశారు. సచివాలయంలో 2వ అంతస్తులోని తన చాంబర్‌లో మంత్రిగా శనివారం ఉదయం ఆయన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 844 మంది దివ్యాంగులకు రూ.5 కోట్లతో స్వయం ఉపాధి కల్పించే యూనిట్ల మంజూరు, అదేవిధంగా దివ్యాంగులకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి తద్వారా 2367 మందికి 3.50 కోట్లను పంపిణీ చేసే ఫైలుపై సంతకం చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కీమ్ ద్వారా ఇప్పటివరకు ఏటా 210 మంది ఎస్సీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నతవిద్యా అభ్యాసానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇప్పుడు విద్యార్థుల సంఖ్యను 500 లకు పెంచారు. అందుకు సంబంధించిన ఫైలుపై కూడా మంత్రి సంతకం చేశారు. అదేవిధంగా మేడారం జాతరలో ఏర్పాట్లకు సంబంధించిన రూ.45 కోట్ల పనులకు, రూ.79.61 కోట్లతో గిరిజన విద్యాలయాల మరమ్మతు పనులకు, మినీ గురుకులాల నిర్వహణకు 17.18 కోట్లను, అదేవిధంగా ఐఐటీ, నీట్‌లో ర్యాంకులను సాధించిన 100 మంది గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించేందుకు ఆమోదం తెలిపారు. అనుమతులు మంజూరు చేశారు. బాధ్యతలను స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, సంజయ్‌కుమార్, ధర్మపురి నియోజకవర్గ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.

## హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్‌ట్యాపింగ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పింది తానేనన్నారు. "హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్‌ట్యాపింగ్ జరిగింది. ప్రభాకర్‌రావు చాలా మంది జీవితాలను నాశనం చేశారు. భారాస నేతలు, వారి భార్యల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలి. పెద్దాయన చెబితే ఫోన్ ట్యాపింగ్ చేశామని ఇప్పటికే రాధాకిషన్ చెప్పారు. కేసీఆర్, కేటీఆర్‌కు ఇంకా ఎందుకు నోటీసులు ఇవ్వలేదు. ఫోన్ ట్యాపింగ్‌కు వారే కారణం.

సీఎంవోను అడ్డాగా చేసుకుని ప్రభాకర్‌రావు ఫోన్ ట్యాపింగ్ చేశారు. ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం మర్యాదలు చేయడం ఆపాలి. పేపర్ లీక్ కేసులో ఆయన ఆదేశాలతోనే నన్ను అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభాకర్‌రావు అండ్ కోను కాపాడే ప్రయత్నాలు చేస్తోంది. ప్రభాకర్‌రావు భారత్‌కు వచ్చేముందు కేటీఆర్ అమెరికా ఎందుకు వెళ్లారు? నాకు సిట్ అధికారుల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వారు వచ్చి విచారిస్తామన్నారు" అని బండి సంజయ్ తెలిపారు.

## రాష్టంలో నడుస్తున్నది రైతు రాజ్యం కాదు.. బేడీల రాజ్యం: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

జిన్నారం: కేసీఆర్ పాలనలో అందరికీ రైతుబంధు వచ్చిందని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న చాలా ఎకరాలకు రైతుభరోసా రాలేదని తెలిపారు. కేసీఆర్ పెట్టిన పథకాలకు కోతలు పెట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి ఏమి చేయలేదని ఎద్దేవా చేశారు. సంగారెడ్డి జిల్లాలోని జిన్నారంలో భారాస ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో హరీశ్‌రావు, భారాస ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రైతు భరోసా రాని రైతులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రెండు రైతుభరోసా నిధులు సీఎం ఇవ్వలేదని చెప్పారు. కరోనా వచ్చినా భారాస హయాంలో రైతుబంధు ఇచ్చారని పేర్కొన్నారు. రైతులకు బేడీలు వేసి జైలులో పెట్టిన చరిత్ర రేవంత్‌రెడ్డిదని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది రైతు రాజ్యం కాదు.. బేడీల రాజ్యమని ఎద్దేవా చేశారు. గతంలో రేవంత్‌రెడ్డి తనపై కేసు పెట్టారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రియల్ ఎస్టేట్ పడిపోయిందని వ్యాఖ్యానించారు.

## ఎన్ని కుట్రలు చేసినా రేవంత్‌రెడ్డికి తలవంచం : పాడి కౌశిక్

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా తలవంచబోమని, నిలదీస్తూనే ఉంటామని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి స్పష్టంచేశారు. రేవంత్ రెడ్డి బినామీల ద్వారా నడిపిస్తున్న క్వారీ పనులను ప్రశ్నించినందుకే తనను అరెస్ట్ చేస్తున్నారని ఆయన



ఆరోపించారు. శనివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో పోలీసులు తనను అక్రమంగా అరెస్టు చేస్తున్న సందర్భంగా కౌశిక్ రెడ్డి ఈ కామెంట్స్ చేశారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఎయిర్‌పోర్టులోనే తనను అరెస్టు చేయడం అక్రమమని కౌశిక్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా నిజాయితీ తలవంచదని అన్నారు. శంషాబాద్‌లో తనను అరెస్ట్ చేసిన తీరు ప్రజాస్వామ్యంపై దాడికి సమానమని వ్యాఖ్యానించారు.

'రేవంత్ రెడ్డి గారూ.. మీ కుట్రలు, అక్రమ కేసులతో నన్ను ఆపాలని అనుకోవడం మీ మూర?త్వాన్ని, మీ అసమర్థ పాలనను, అక్రమ రాజకీయాలను చాటుతోంది. ముమ్మాటికి తాను ప్రస్తావిస్తున్న క్వారీ సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంతోపాటు మంత్రి సీతక్క బినామీలది. దానివల్ల ప్రజలకు తీవ్రమైన ఇబ్బంది కలుగుతున్నది. వారి ప్రాణాలకు ప్రమాదం ఏర్పడింది. ఇచ్చిన భూమి పరిధి దాటి అక్రమంగా వారిని నడుపుతూ ప్రజల ప్రాణాలను ఫణంగా పెడుతున్నారు. ఆ ప్రాంత ప్రజల కోసం ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటా' అని పాడి స్పష్టంచేశారు.

## ఆరు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.7,770.83 కోట్లు జమ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధుల జమ కొనసాగుతోంది. ఇవాళ 9 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. ఆరు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.7,770.83 కోట్లు జమ చేసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారాస హయాంలో రైతుబంధు నిధుల విడుదల నెలలపాటు సాగేదని విమర్శించారు. "మేం వేగంగా రైతు భరోసా ఇస్తుంటే భారాస నేతలు డ్రామాలు చేస్తున్నారు. ఓఆర్ఆర్ లోపల సాగు భూములను గుర్తించి వాటికీ రైతు భరోసా ఇస్తాం. పంట సాగయ్యే ప్రతి భూమికి రైతు భరోసా చెల్లిస్తాం. కోతల ప్రభుత్వమనే భారాస పార్టీని ప్రజలు తిరస్కరించారు. భారాస ప్రభుత్వం రుణమాఫీని ఎన్నేళ్లలో చేసిందో గుర్తు చేసుకోవాలి" అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

# “చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే చోటు నాలెడ్జ్ సెంటర్ మాత్రమే”

- బక్కి వెంకటయ్య, ఎస్సీ, ఎస్టీ కమీషన్ రాష్ట్ర ఛైర్మన్
- సామాజిక పరివర్తన కోసం పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కృషి అభినందనీయం”
- డాక్టర్ రియాజ్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్
- పూలే అంబేద్కర్ చిత్ర పటాలకు ఛైర్మన్ తో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించిన
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

మహనీయుల చరిత్రలను భవిష్యత్ తరాలకు అందించే చోటు నాలెడ్జ్ సెంటర్ మాత్రమే అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఈరోజు పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక వెటర్నరీ శాఖ సమావేశ హాల్లో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి పూలే అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించిన అనంతరం మాట్లాడుతూ మహనీయులు జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ ల సామాజిక ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. భువనగిరిలో ఏర్పాటు చేసిన పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ తన కార్యక్రమాల వల్ల భవిష్యత్ తరాలకు మంచి విజ్ఞానాన్ని అందివ్వాలని ఆకాంక్షించారు, సమాజంలో విజ్ఞానం ద్వారా మాత్రమే సామాజిక అంతరాలు ఛేదించవచ్చాన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ సమాజంలో సామాజిక పరివర్తన తీసుకురావడం కోసం కృషి చేస్తున్న పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కృషి అభినందనీయమని, ఆపేరుతో నాలెడ్జ్ సెంటర్ నడపడమే గొప్ప ఆలోచన అని అన్నారు. చదువు వల్ల మాత్రమే ఉన్నత భవిష్యత్ ఉంటుందని ప్రతీ ఒక్కరూ దినపత్రికలు చదవాలని దీనివల్ల విజ్ఞానం అందుతుందని అన్నారు. గౌతమ బుద్ధుడి కాలం నుండి జ్ఞానాన్ని విశ్వవ్యాప్తం అయిందని, ప్రతీ పౌరుడికి సామాజిక స్పృహ ఉండాలని అది పుస్తక పఠనం ద్వారా సాధ్యమవుతుంది అన్నారు. ఇలాంటి నాలెడ్జ్ సెంటర్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుకు కృషి జరగాలని అన్నారు. ప్రతీ విషయంలోను సమగ్ర అవగాన ఉంటే సమాజంలో ముందుకు వెళ్ళడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అవేజ్ చిస్తే మాట్లాడుతూ ఇలాంటి నాలెడ్జ్ సెంటర్లను ప్రోత్సహించేందుకు తప్పకుండా సహకారాన్ని అందిస్తామని ప్రాథమికంగా వెంటనే నాలెడ్జ్ సెంటర్ కి దినపత్రికలు అందించే ఏర్పాటు చేస్తామని అన్నారు. నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు బానోతు భాస్కర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో సీనియర్ జర్నలిస్ట్ ఎస్ మల్లారెడ్డి. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ లు ప్రసంగించారు. భువనగిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కనకుంట్ల శ్రీరేఖ బాబురావు, భువనగిరి మున్సిపల్ మాజీ ఛైర్మన్ బర్రె జహంగీర్, మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, సంతోషిమాత దేవాలయ కమిటీ మెంబర్ నాగరం శంకర్, మాజీ కౌన్సిలర్ బట్టుపల్లి అనురాధ సందేశాలు ఇచ్చారు. నిర్వాహకులు, స్వరూప, సురుపంగ శివలింగం, దొడ్డి యాదగిరి, బొట్ల రమేష్, నాయకులు ఇటుకల దేవేందర్ మాదిగ, మేడి కోటేష్, రాము, అందే సాయి, రమేష్ కోటి , ఎస్. జైపాల్, డిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం. సత్తయ్య, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, నర్సింహ నాయక్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ నిధులు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ గిరిజన సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల అభివృది జిల్లా అధికారి నరసింహ స్వామి కి వినతిపత్రం అందజేత
- తక్షణమే పెండింగ్ నిధులు విడుదల చేయకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 22**

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పెండింగ్లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి దుడ్డల రామ్మూర్తి ,తెలంగాణ గిరిజన సంఘం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్, పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు షెడ్యూల్ కులాల అభివృద్ధి జిల్లా అధికారి నరసింహస్వామి కి వినతి పత్రం అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు పెండింగ్లో ఉండడం వల్ల ఎస్సీ ఎస్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ..చాలా ప్రైవేట్ పాఠశాలల్లో నిధులు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పెండింగ్ నిధులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల రాబోయే రోజుల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకన్న ,తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బస్సు కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ దిలీప్ మహేష్ వినయ్ ప్రమోద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలు

- ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ మరియు ప్రజలు కృషి చేయాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.22) జనసముద్రం న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్,భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కాజా అజీముద్దీన్,నాయకులు కాజం, ఇస్మాయిల్, ముజీబ్,అంజద్, శివకుమార్, సుభాష్, నితీష్,సైదులు తదితరులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్త అయిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ని ఈ సందర్భంగా స్మరించుకుంటూ అతని జీవితం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అంకితం ఇవ్వడం జరిగిందని,అతను ప్రొఫెసర్ గా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థి దశనుండే ఎంతోమందిని తెలంగాణ రాష్ట్ర పోరాటం కోసం తయారు చేయడం జరిగిందని,అతను కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసిన సమయంలో కేసీఆర్ తోనే తెలంగాణ సాధిస్తుంది అని,అతని వెంబడి ఉంటూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అత్యంత కీలక పాత్ర వహించడం జరిగిందని,కానీ దురదృష్టవశాత్తు అతను తెలంగాణ రాష్ట్రం ఏర్పడే కొద్ది కాలం ముందే మరణించడం జరిగిందని,తెలియజేసుకుంటూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ మరియు ప్రజలు కృషి చేయాలని కోరడం జరిగింది.

# గుట్టల భూమిని సాగులోకి తీసుకువస్తాం

## - ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి యాలాల్ (జూన్ 22)**

యాలాల్ మండలంలోని రాస్నం గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అసైన్డ్ భూములు సాగు చేసే 12 యూనిట్ లు (లబ్దిపొందే కుటుంబాలు 35 రైతులకు మంజూరైన బోర్ డ్రిల్లింగ్ ను ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఈ కార్యక్రమం రాస్నం గ్రామంలో చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. మండలంలో (రాస్నం) గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు గా తీసుకున్నామని తెలిపారు. గ్రామంలో అసైన్డ్ భూమి 111 ఎకరాలు ఉందని తెలిపారు. గ్రామంలో మొత్తం 12 యూనిట్స్,లబ్ధపొందే కుటుంబాలు 35 సాగునీరు అందే భూమి 69.27 ఎకరాలు బోర్ డ్రిల్లింగ్ ఖర్చు రూ. 9,57,238/- (విద్యుత్, మోటార్లు అదనపు ఖర్చు) అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అసెంబ్లీ లో చెప్పామని అన్నారు. ఎస్సీలకు అసైన్డ్ భూములు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందనీ అన్నారు .వారిని ఆదుకుని ప్రభుత్వం నుండి బోర్లు వేసి, మోటార్,ట్రాన్స్ఫార్మర్ అందిస్తే వారు మంచిగా పంటలు పండిస్తారని చెప్పారు. గుట్టల భూమిని సాగులోకి తీసుకురావాలని ఈ కార్యక్రమము చేస్తున్నామనీ అన్నారు. గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ వారితో సర్వే చేయించి, బోర్లు వేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు పంతాలకు పోకుండా,అభివృద్ధి చేసుకోవాలని సుచించారు. గ్రామంలో ఇళ్లులేని వారు ఎవరున్నారో రేపటి నుండే సర్వే చేసి లిస్ట్ పంపాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గ్రామంలో పార్టీలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. రైతులకు వర్షాకాల పంటలకు రైతు భరోసా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారులు, మండల అధికారులు,మండల నాయకులు, గ్రామ నాయకులు,ప్రజలు ఉన్నారు.

## నల్గొండ జిల్లా నకిరేకల్‌లోని నోముల గ్రామంలో దారుణం



**జన సముద్రం నల్గొండ జూన్ 21**

వివాహేతర సంబంధం నేపథ్యంలో వ్యక్తి దారుణ హత్య కళ్ళలో కారం కొట్టి- చెట్టుకు కట్టేసి హతమార్చిన ప్రియురాలు నోముల గ్రామానికి చెందిన నర్సింగ్ జానయ్యగా(32)గా గుర్తింపు ధనమ్మ- జానయ్యకు 8 ఏళ్లుగా వివాహేతర బంధం ఉన్నట్లు గుర్తింపు జానయ్యను డబ్బులు డిమాండ్ చేసిన ధనమ్మ డబ్బులు ఇవ్వకపోవడంతో దారుణంగా హత్య చేసిన ధనమ్మ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జూన్ 22 మెదక్ జిల్లా**

చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు ముత్తగారి చంద్రయ్య, ముంద్రాతి దశరథం, తో కలిసి అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, శనివారం రోజున ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు వేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, చంద్రయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి కొమ్మిడి రాకేష్ రెడ్డి 50 కేజీల బియ్యం అందజేత



**జనసముద్రం న్యూస్ జూన్ 22 వీణవంక**

వీణవంక మండలం లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన దాసారపు నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న నర్సింగాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో తన సూచన మేరకు రాకేష్ అన్న సైన్యం మృతి చెందిన కుటుంబానికి 50 కేజీల బియ్యం శనివారం రోజున అందజేశారు .రాకేష్ అన్న యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్ కుమార్, మాజీ సర్పంచు సుజాత లక్ష్మయ్య, మద్దుల ప్రశాంత్,నారాయణరెడ్డి, రవీందర్ రెడ్డీ, బొంకూరి సమ్మయ్య, లక్ష్మారెడ్డి, మర్రి సంపత్, వికాస్, ఏసు, శ్రీనివాస్, స్వామి దాసు, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**జనసముద్రం న్యూస్ కొత్తగూడ జూన్ 22**

కొత్తగూడ మండలంలోని రామన్నగూడెం తండా గ్రామపంచాయతీ పరిధిలో నీ కొరతండలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశానుసారం కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య సూచనలతో శనివారం రోజు కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మంజూరి అయినా ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు పోసి ప్రారంభించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదవారి సొంత ఇంటి కల నెరవేరే విధంగా లబ్ధిదారులకు వారికి ఉండబడిన స్థలంలోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకొనుటకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి మేము రుణపడి ఉంటామని లబ్ధిదారులు కొర్ర రజిత భర్త శ్రీను సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు గ్రామపంచాయతీ లోని కాంగ్రెస్ కమిటీ సభ్యులు అర్పపల్లి వీరన్న. ఈసం రంగారావు. తేజవత్ దేశ్య. భూక్యరాజు. జాటోత్ బాలు బి రాజు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పొట్టోల శ్యామ్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.22) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల రాఘవాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు ఆగమయ్య గౌడ్,పంచాయతీ సెక్రటరీ రాణి,మాజీ సర్పంచ్ రక్తని కృష్ణ,మాజీ ఉప సర్పంచ్ అంబటి చంద్రయ్య,వార్డు సభ్యులు సిద్ధ గొని శ్రీకాంత్ గౌడ్,బండారు వెంకటస్వామి,సిద్ధగోని యాదగిరి,న్యాలపట్ల పాండు,సిద్ధగొని పాండు,బయ్య సంతోష్ గౌడ్,తుర్పునూరి రవి గౌడ్,అజయ్ గౌడ్,మల్లేష్,అంబటి గణేష్,తేజ,శివ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

- కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమళ్ళ కృష్ణ



**వెల్దండ,జూన్,22(జనసముద్రం న్యూస్)**

మండల పరిధిలో పెద్దాపూర్ గ్రామానికి చెందిన నెంట చరణ్ జిత్ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు,ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణ దృష్టికి తీసుకెళ్లారు,స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 9000 వేల రూపాయల చెక్కును శనివారం కేశమల్ల కృష్ణ కుటుంబ సభ్యులకూ అందజేశారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నా నాయకులు గుద్దట్టి లక్ష్మారెడ్డి,వరికుప్పల ఆంజనేయులు, నెంట శీను, శివధనుష, విజేందర్ రెడ్డి,అజహరుద్దీన్, సుధాకర్, హరిలాల్ నాయక్, తిరుపతి నాయక్,అనిల్ కుమార్,కాటిక రాములు, కొప్పు బాలయ్య, బండి కృష్ణయ్య, మహేష్,అరుణ్ కుమార్, చింటు,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో వ్యవసాయ కార్మికులకు పేదలకు కౌలు రైతులకు రక్షణ లేదు

- మోడీ పాలనలో ఉపాధి హామీకి నిధుల కోత కార్పొరేట్ శక్తులకు మోత
- మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం
- అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపు



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.22) జనసముద్రం న్యూస్ వలిగొండ:-**

మోడీ ఆర్థిక విధానాలవల్ల,వారి పాలనలో వ్యవసాయ కార్మికులు,పేదలు,కవులు రైతులు 60 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వారికి రక్షణ లేదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ ఆరోపించారు.ఉపాధి హామీకి నిధులు కోత పెట్టి కార్పొరేట్ శక్తులకు మాత్రం పెద్ద ఎత్తున సబ్సిడీలు ప్రకటించారని విమర్శించారు.ఈ మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు కార్మికులు రైతాంగము సంఘటితంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.శనివారం రోజున వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ 4వ వర్ధంతి సందర్భంగా మహేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో " వ్యవసాయ కార్మికులు, ఉపాధి - పాలకుల వైఖరి " పై నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా వెంకట్ పాల్గొని మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే యోగ ఒకటే కాదని ప్రజలందరికీ తినడానికి పోషక హారము ఉండాలని,ప్రభుత్వం పౌష్టికమైన హారము అందించాలని డిమాండ్ చేశారు.గ్రామాలలో పేదలకు పనిచేసి బతకడానికి పని దొరకడం లేదని,సరైన హారం లేదని దీనితో అనేక మంది పేదలు అనారోగ్యాలకు గురై చనిపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని,గత సంవత్సరం దేశవ్యాప్తంగా 380 కోట్ల పని దినాలు ఉంటే ఈ సంవత్సరం 280 కోట్ల పనిధినాలకు కుదించారని అన్నారు.ఉపాధి హామీ ఎత్తివేతకు మోడీ చేస్తున్న కుట్రలను వ్యవసాయ కూలీలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.రోజురోజుకు దేశంలో ప్రజలకు కొనుగోలు శక్తి పడిపోతుందని నిత్యవసర వస్తువుల వినియోగంలో 100 దేశాల కన్నా మన దేశం వెనుకబడి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు.మోడీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త కొత్త విధానాలతో మచ్చిక చేసుకుని భారత దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు.మతం పేరుతో జనం మోడీ ప్రభుత్వానికి అణిగి మణిగి ఉండాలని చూస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ విధానాల వల్ల భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకిక తత్వానికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షవాదులు, లౌకిక శక్తులు, ప్రజాతంత్ర వాదులు సంఘటితంగా ఐక్యంగా పోరాటాలను ఉధృతంగా కొనసాగించాలని వెంకట్ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 1 కోటి 50 లక్షల ఎకరాల మిగులు భూములు ఉన్నాయని ఆ భూములన్నింటినీ భూమి లేని ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. భూమి ఉంటే ఆత్మగౌరవం ఉంటుందని, పేదరికం పోతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందుతాయి.బ్యాంకు రుణాలు కూడా వస్తాయని అన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కోనేరు రంగారావు భూ సిఫారసులను అమలు చేసి పేదలకు ప్రభుత్వ భూములను పంచాలని,సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సదస్సుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత వహించగా,ఇంక ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ,తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు,రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య,గంగదేవి సైదులు,రాచకొండ రాములమ్మ,జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి,గుంటోజు శ్రీనివాసాచారి,జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జూకంటి పౌల్,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,మండల కార్యదర్శి కల్మారి రామచంద్రం,ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రాధారపు మల్లేశం,సిలివేరు ఎల్లయ్య,బొజ్జ బాలయ్య,గాడి శ్రీను,బొమ్మకంటి లక్ష్మీనారాయణ,కొండపురం యాదగిరి,బోయ యాదయ్య,మానే సాలయ్య,చింతకాయల నర్సింహ,పద్మ,అంజయ్య,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మైసోల్ల నరేందర్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండే కిష్టయ్య,కొండూరు సత్తయ్య,కల్మారి ముత్యాలు,ఏటెల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ పట్టణ మున్సిపాలిటీలో వికసిత్ భారత్ దేవరకొండ పట్టణసంకల్ప సభ




**జన సముద్రం దేవరకొండ జూన్ 21**

11 సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమలపై అమృత్ కాల వికసిత భారత్ సంకల్ప సభను దేవరకొండ మున్సిపాలిటీలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ , కర్నాటి సురేష్ ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతి కార్యకర్త ఇంటింటికి తెలియజేయాలని ఎన్నో సంవత్సరాలుగా దేశంలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా విప్లవాత్మక నిర్ణయాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందని కేంద్ర ప్రభుత్వ నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు చేరుతున్నాయని 11 సంవత్సరాల కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థను నాలుగో స్థానంలో తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వం సాధించింది అని అలాగే అన్ని రంగాలలో యువతకు ఉపాధి అవకాశాలను నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు చేసింది అని మహిళలకు సాధికార స్వలంబన కోసం 33 శాతం రిజర్వేషన్లు ఎన్నో కేంద్ర ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత మహిళలకు ఇవ్వబడుతుందని వృద్ధులకు( ఆయుష్మాన్ భారత్ ను రైతులకు మద్దతు ధర, కిసాన్ సామాన్ నిధి, ఫసల్ బీమా యోజన ఇలా ఎన్నో రకాలుగా అన్ని వర్గాలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం దగ్గర అయిందని మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వడం ముందు చూపుకు నీదర్శనం అని ఆపరేషన్ సింధూరం ద్వారా దేశ రక్షణ విషయంలో రాజీ లేదని మరోసారి రుజువు అయిందని ఆయన తెలిపారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ ఐటీ.కృష్ణ, ప్రధాన కార్యదర్శులు సముద్రాల సహదేవ్, చిలక రాజు బిక్కు, చిత్రాల నాగేంద్ర, నేతల వెంకటేష్ , నా రోజు పద్మ, ఉపాధ్యక్షులు కాసుల శంకరయ్య, కర్నాటి వజ్ర కుమార్, నీల సుమన్, బిజెపి కార్యదర్శి మిర్యాల భాను, గంప ఫణి, చండీశ్వర్, రెడ్డి శంకర్, బీలిదే మాధవి, పొలగోని గణేష్, సంపంగి సైదులు, చిత్రం ఉదయ్, మహేష్ , సింకారు సాయి, తదితరులు పాల్గొన్నారు.

# లంచాలు ఇస్తే అన్నీ సక్రమమే... మల్కాజిగిరిలో అధికారులకు పైసా ఫెకో , తమాషా దేఖో...



**మల్కాజిగిరి జన సముద్రం న్యూస్ జూన్ 21**

కట్టడం ఏదైనా సరే, అనుమతులు ఉన్నా లేకున్నా సబ్ చల్తా హై... వక్ఫ్ బోర్డు స్థలమైన, బహుళ అంతస్తుల నిర్మాణాలైనా లంచాలిస్తే అన్ని సక్రమమే... మల్కాజిగిరి సర్కిల్ ను అక్రమ కట్టడాలతో భ్రష్టు పట్టిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు. మల్కాజిగిరి నియోజకవర్గంలో టౌన్ ప్లానింగ్ అధికారులకు లంచాలిస్తే , ఏ స్థలంలో అయినా అక్రమంగా నిర్మాణం చేసుకోవచ్చు , అనుమతులు లేకున్నా మనసుకు నచ్చినట్టు ఎన్ని అంతస్తులైనా నిర్మించుకోవచ్చు . ఇది మల్కాజిగిరి నియోజకవర్గంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్వహిస్తున్న వైట్ కాలర్ దందా. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్ లలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తాయి. తీసుకునే అనుమతులు ఒకటైతే జరపే నిర్మాణం మరొకటి ఉంటుంది. దీనికి తోడు అక్రమ నిర్మాణదారులు తీసుకోవలసిన జాగ్రత్తలను, ఎవరెవని మేనేజ్ చేసుకోవాలన్న సలహాలు, ఇంకా ఏదైనా సమస్య ఏర్పడితే న్యాయస్థానాన్ని ఎలా ఆశ్రయించాలి, ఎవరెవరికి ఎంత ఇయ్యాలని సదరు అధికారులే ఉచిత సలహాలిస్తూ తమ ఆదాయాన్ని మూడు పూల ఆరుకాయలుగా మార్చుకొని లంచాలు తీసుకుంటూ రాజ్య భోగాలు అనుభవిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. మున్సిపల్ కార్యాలయం చుట్టూ, ప్రధాన దారుల వెంట పుట్టగొడుగుల్లా లెక్కకు లేనన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్న , అనుమతు లేకుండా ఎలాంటి స్థలంలో భవనాలు నిర్మాణాలు జరుగుతున్న ఏ ఒక్క కట్టడాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు అడ్డుకున్న పాపానపోలేదు. ఎంతో చిత్తశుద్ధితో పనిచేయాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాల మత్తులో మల్కాజిగిరి సర్కిల్ ను అక్రమ నిర్మాణాలతో భ్రష్టు పట్టిస్తున్నారు. మల్కాజిగిరి సర్కిల్ ను టౌన్ ప్లానింగ్ అధికారులు ఏటీఎంల మార్చుకొని, వారికి ఎప్పుడూ డబ్బులు అవసరం ఉంటే అప్పుడు , 20 సంవత్సరాల కింద నిర్మాణాలు జరిగిన కట్టడాల వద్దకు కూడా వెళ్లి వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారంటే, టౌన్ ప్లానింగ్ అధికారులు బరితెగింపు ఏ స్థాయికి చేరిందో ఇట్టే అర్థమవుతుంది. మల్కాజిగిరి సర్కిల్లో ఇంత జరుగుతున్న అటు ప్రభుత్వం, ఇటు ఉన్నతాధికారులు మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, ఎవరికి అందాల్సిన మూటలు వారికి అందుతున్నాయి అనేది ఇట్టే అర్థమవుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులపై దృష్టి సారించి, వారి ఆగడాలకు బ్రేకులు వేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మల్కాజిగిరి స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

## మానుకోట టౌన్ సీఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన

- మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 22**

మహబూబాబాద్ టౌన్ సీఐ గా బాధ్యతలు తీసుకున్న మహేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన మహాత్మా జోతి బా పూలె నేషనల్ అవార్డు గ్రహీత, గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్,తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్,జెరిపోతుల వెంకన్న గౌడ్ , ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పు, మాజీ వైస్ ఎంపీపీ పెద్ది వెంకన్న గౌడ్ మడత వెంకన్న గౌడ్ కందుకూరు వేంకటాద్రి బిసి సంక్షేమ సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలు చెన్నూరి విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు




# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకి ఇండ్ల మంజూరు పత్రాలను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ తో కలిసి పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి కోటపల్లి (జూన్ 22)**

కోట్ పల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండలానికి సంబంధించిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి,వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ తో కలసి పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు నక్కల బంధయ్య,విజయలక్ష్మి తధీతరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 22)**

తాండూరు పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్స్ లో జరిగిన మొగులయ్య (హెచ్ యం, ఎంపీపీఎస్, అగ్గనూర్) ఉద్యోగ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని,సన్మానించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ సభ్యులు పట్లోళ్ల నర్సిములు,సీనియర్ నాయకులు అయ్యగాల భీమయ్య,యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు పట్టణంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 22)**

తాండూరు పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా మెప్మా వారి ఆధ్వర్యంలో "స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్" కార్యక్రమంలో పాల్గొని,పలు ఫుడ్ స్టాళ్లను పరిశీలించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి,మాజి కౌన్సిలర్లు నీరజా బాల్ రెడ్డి,జుబెర్ లాల,సోమశేఖర్, ప్రభాకర్ గౌడ్ యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ సమాజానికి అండగా ఉంటాం - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 22)**

తాండూరు పట్టణంలో గల వీరశైవ కల్యాణ మండపం గత రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురి కావడంతో ఈ రోజు వీరశైవ సమాజం సభ్యులతో కలిసి మండపాన్ని సందర్శించి,అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. వీరశైవ సభ్యులు నిరుపేదలకు మానవత్వ దృక్పథంతో తక్కువ రుసుముతో అందించడం అభినందనీయమని,దీని వల్ల ఎంతో మందికి మేలు జరిగిందని గుర్తు చేశారు. అనంతరం కళ్యాణ మండపం మరమత్తులకు ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందిస్తామని సమాజం సభ్యులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే వెంబడి వీరశైవ సమాజం సభ్యులు శాంతి కుమార్ లింగదల్లి రవి కుమార్, పట్టణ నాయకులు డిపిసిసి మాజీ సభ్యులు పట్లోళ్ల నర్సిములు,కోట్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ సాయిని నారాయణరెడ్డి,సీనియర్ నాయకులు ఉప్పరి మల్లేశం, మాజీకౌన్సిలర్లు,యువనాయకులు ఉన్నారు.

# ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్థిక అందజేసిన సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు



**వెల్దండ,జూన్,22(జనసముద్రం న్యూస్)**

చారకొండ మండలం సిరసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణ అయోధ్యనగర్ లో ఇల్లు, వ్యాపార దుకాణాలను కోల్పోయిన నిర్వాసితులకు వెల్దండ మండల సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు కూలగొట్టిన ఇండ్ల శిథిలాలను చూసి చలించిపోయిన బాస్కర్ రావు మాట్లాడుతూ.. ఇది చాలా ఘోరమనీ మానవత్వంలేని మనుషులు చేసిన తప్పిదం అని, ఇక్కడ మీరు ఉండడం దేవుడికి అలంకారం అని, అది గుర్తించే రోజు వస్తుందని,మీరు అధైర్య పడవద్దని నాకు తోచిన సాయం అందజేస్తున్నానని అన్నారు,ఒక్కొక్కరిని పలకరించి వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యంతో పాటు పదివేల రూపాయల నగదును అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి రవితేజ మాజీ సర్పంచులు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఆర్థిక సహాయం అందజేసిన జడల యశీల్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.22) జనసముద్రం న్యూస్**

భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన ఉడుత వెంకటేష్ - లావణ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స (ఆపరేషన్) చేయించుకున్నారు.శనివారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.20,000/-వేలు ఆర్థిక సహాయం అందజేసిన చేసిన బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు,జెవైజి ఫౌండేషన్ అధినేత జడల యశీల్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ముల్లె నాగేంద్రబాబు,బిఆర్ఎస్ గ్రామశాఖ కార్యదర్శి మద్రి వెంకటేశం, యూత్ అధ్యక్షులు వినయ్ కుమార్, మచ్చ కాశీనాథ్, బరిగే నరేష్, అరముల్లా నర్సింహ, గణేష్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు నివాళులు అర్పించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి




**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్22)**

ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా తాండూర్ పట్టణంలోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నీరజా బాల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, సోమశేఖర్, సీనియర్ నాయకులు యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించిన ముటుకూరు సచివాలయ సిబ్బంది.

**జనసముద్రం న్యూస్ దుర్గి (బ్యూరో) జూన్ 22 :**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో ముటుకూరు గ్రామ పంచాయతీ సెక్రటరీ తన్నూరు గజేంద్రనాథ్ మరియు సచివాలయ సిబ్బంది. గ్రామ పెద్దల సహకారంతో యోగేంద్ర కార్యక్రమం గ్రామంలో అనేక చోట్ల విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజేంద్రనాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడానికి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది. అలాగే పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతగానో ఉత్సాహం చూపించిన విధానం తనకు ఎంతగానో సంతోషం కలగజేసిందని అలాగే ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం యోగా చేయడం ద్వారా మెదడులోని ఆలోచనల ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా జీవిస్తారని ఆయన తెలియజేశారు. తదనంతరం సచివాలయ సిబ్బంది. ద్వారా మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ అసిస్టెంట్ రాజకుమార్ యోగాంద్ర కార్యక్రమాన్ని





నిర్వహించారు. అలాగే పాఠశాల విద్యార్థులకు అనేక యోగాసనాలను నేర్పించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెల్ఫేర్ అసిస్టెంట్ రాంబాబు ద్వారా యోగేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేశారు. అలాగే పీహెచ్ లో ఎ ఎన్ యమ్ విజయ పి మల్లేశ్వరి ద్వారా యోగేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించి యోగ వల్ల కలిగే అనేక ప్రయోజనాలను తెలియజేసే యోగాసనాలు నేర్పించారు. అలాగే ఎస్సీ కాలనీలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ కుమార్ ద్వారా యోగేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించి ఎస్సీ కాలనీ వాసులకు యోగ వల్ల శరీరం ధృఢత్వంతో ఆరోగ్యంగా జీవిస్తారని వారు తెలియజేశారు. అలాగే సచివాలయంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులతో సచివాలయ సిబ్బంది. యోగేంద్ర కార్యక్రమం నిర్వహించి ప్రతిరోజు యోగా చేయడం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను తెలియజేసి అనేక యోగ హసనాలు నేర్పించి ప్రతిరోజు యోగా చేసి తమ ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని సచివాలయ సిబ్బంది. తెలియజేశారు. తదనంతరం గ్రామ సర్పంచ్ గణపాటి చెన్నై మాట్లాడుతూ ముట్టుకూరు గ్రామ ప్రజలు ఇలాంటి అనేక మంచి కార్యక్రమాల్లో పాల్గొనితమ గ్రామ ప్రజలు అభివృద్ధిలో ముందుకు అడుగులు వేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొండపాటి చెన్నయ్య, లింగా పుల్లయ్య, నేలవెల్లి సుబ్బారావు, మండల పరిషత్ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యా కమిటీ చైర్మన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎస్సీ కాలనీవాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీవారి క్షేత్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం.







**ద్వారకాతిరుమల జనసముద్రం న్యూస్ జూన్ 22**
ద్వారకాతిరుమల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీవారి సన్నిధిలో శనివారం యోగ డే కార్యక్రమాలను నిర్వహించారు ముందుగా దేవస్థానం ఈవో ఎన్ వి ఎస్ మూర్తి ఆలయ అధికారులు మరియు సిబ్బంది విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు అనంతరం యోగ పై భక్తులకు అవగాహన కల్పించేలా ర్యాలీ నిర్వహించారు కొండపైన కళ్యాణమండపంలో యోగాసనాలు వేశారు ఈవో మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరు తమ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలన్నారు యోగా చేయడం ద్వారా మెదడులోని ఆలోచనలు ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యంగా జీవిస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు

# అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు.



**ద్వారకాతిరుమల జన సముద్రం న్యూస్ జూన్ 22.**
ద్వారకాతిరుమల మండలం మారంపల్లి గ్రామ సచివాలయం వద్ద అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగాసనాలు వేస్తున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ ప్రతిరోజు యోగ చేయటం వలన ఆరోగ్యానికి మంచిదని యోగాతో ఆరోగ్యంతో పాటు మెదడుకు చురుకుగా పని చేస్తుందని వివరించారు విద్యార్థులకు మరియు గ్రామస్తులకు పలు సూచనలను చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి పాతూరి రాధా లక్ష్మి గ్రామ పార్టీ నాయకులు నాదెండ్ల వేణు నాదెళ్ల సురేంద్రనాథ్ చౌదరి పాతూరి సహోదయ పంచాయతీ కార్యదర్శి నారాయణ మరియు సచివాలయం సిబ్బంది పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# 2014,ఎన్. టి.ఆర్. హౌ సింగ్ ఇప్పటికి పూర్తి కాని పరిస్థితి

- ఇప్పటి కై న న్యాయం చెయ్యండి మహా ప్రభో
- వనగల మల్లేశ్వరావు, జానకమ్మ దివ్యాంగుల ఆవేదన!!

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 22**
అల్లూరి జిల్లా, సచివాలయం 1 కొయ్యురు మండలం శరభ న్న పాలెం గ్రామం లో ము ప్పాయి(,30)ఎన్ టి ఆర్ గృహ పధకం క్రింద ఇవ్వటం జరిగింది అందులో 15మంది గృహస్తులు అప్పులు చేసి పూర్తి చేసియున్నారు. మిగిత 15మంది స్తోమత లేక మధ్యలో ఇల్లు నిర్మాణం నిలిచి పోయిన పరిస్థితి వివరాలు



అడిగితే టి. డి. పి. ప్రభుత్వం హయాంలో ఎన్. టి. ఆర్. హౌసింగ్ లో ఇవ్వబడిన గృహాలు ఇప్పటికి పూర్తి కావక పోవటానికి పెండింగ్ బిల్లులు గత ప్రభుత్వం పట్టించుకో లేదు, ఏ ప్రభుత్వం అయితే ఈ హౌసింగ్ ప్రారంభం చేశారో మరల అదే టి. డి. పి. ప్రభుత్వం మాత్రమే ఈ యొక్క హౌసింగ్ పెండింగ్ బిల్లులు ఇచ్చి గృహాలు పూర్తి చేసుకోవటానికి సహాయం తో కూడిన న్యాయం చేయాగలదు అని ఇప్పటి ప్రభుత్వం మీద ముఖ్య మంత్రి నారా చంద్రబాబు మీద నమ్మకం మాకు ఉంది అని దివ్యాంగుల నమ్మకం వక్త పరుస్తున్నారు. నడవలేము, పని చేసికో లేము ఇలాంటి మాకు నిలువ నీడ లేక ఇల్లు పూర్తి చేసుకోలేక అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నా పరిస్థితి ఈ హౌసింగ్ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వచ్చింది కాబట్టి ఈ ప్రభుత్వం మాత్రమే పూర్తి చేయాగలదు అని ఆశ భావం వెక్త పరిచారు. దివ్యాంగులు. మల్లేశ్వరావు, జనాకమ్మ మా యొక్క మొఱ్ఱ,విని మేము గృహనిర్మాణపనులను ప్రారంభం చేసుకో వటానికి సహాయ, సహాకారలు అందించాలని పత్రికా ద్వారా ప్రభుత్వమునకు విన్నపం తెలియ జేశారు.

# బిల్లులు చెల్లించకుండా ఇండ్లు ఎలా కట్టమంటారు.? ఇల్లు బిల్లుల కోసం

- ఈనెల 27న ఐటీడీఏవద్దధర్నా
- పిఎం జన్మాన్ హౌసింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి
- ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్.









**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 22**
అల్లూరి జిల్లా హుకుంపేట మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన పీఎం జన్మన్ ఆవాస్ యోజన గృహాల పురోగతిని శనివారం వివిధ గ్రామాలకు ఆదివాసి గిరిజన సంఘం పరిశీలించిందనీ సంఘ జిల్లా ఉపాధ్యాయులు టి క్రిష్ణరావు నాయకులు లక్ష్మణరావు రామారావు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పివిటిజి గిరిజన కుటుంబాల కు 1762 గృహాలు మంజూరు చేయగా కేవలం 551 ఇండ్లకు మాత్రమే బిల్లులు చెల్లించి,1211 ఇండ్లకు బిల్లులు చెల్లించలేదని అన్నారు,బిల్లులు చెల్లించకుండా ఇండ్ల నిర్మాణాలు ఎలా నిర్మించుకొంటారని వారు ప్రభుత్వాని ప్రశ్నించారు.ఇండ్ల బకాయిలు తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. రూఫ్ లెవెల్ వరకు పూర్తి చేసిన నిర్మాణాలకు కనీసం పునాది బిల్లులు కూడా చెల్లించ కపోవడం బాధాకరం అన్నారు. ఉన్న ఇండ్లు పీకేసి,ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లు పూర్తికాక వర్షాకాలం సమీపించడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే బిల్లులు చెల్లించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. పాడేరు ఐటిడిఏ పరిధిలోని 21కోట్ల హౌసింగ్ బకాయి సొమ్ము వెంటనే విడుదల చేయాలని ఈ నెల 27న పాడేరు ఐటిడిఎ వద్ద గిరిజన సంఘం ఆధ్వర్యంలో చేప్పట్టె మహా ధర్నాలో,ఇండ్ల లబ్ధిదారులంతా పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంఘ నాయకులు వి లక్ష్మణరావు కె రామారావు పి లింగమూర్తి డి క్రిష్ణ మూర్తి పాల్గొన్నారు

# ఆరోగ్యానికి పునాది యోగా

- ఒంటిమిట్ట కోదండరామ సన్నిధిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్ ,జూన్ 22:**
అంతర్జాతీయ యోగా దినోత్సవం రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండముని సన్నిధిలోని దక్షిణ వైపు ఉన్న పార్కులో శనివారం ఉదయం యోగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అన్ని వయసులవారు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నల్లగొండు లక్ష్మీదేవి ఎంపీపీ ప్రతినిధి నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘం చైర్మన్ వైస్ చైర్మన్ లు పాటూరు గంగిరెడ్డి కట్టా యాదయ్య బిజెపి మండలాధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య తా హసిల్దార్ దామోదర్ రెడ్డి




ఎంపీడీవో సుజాత ఈవో పీఆర్డి ప్రసాద్ ఎంఈఓ వెంకటసుబ్బయ్య డాక్టర్ అరుణ జ్యోతి ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉపాధి విద్యాశాఖ ప్రధాన అర్చకులు వీణ రాఘవాచారి టీడీపీ సిబ్బంది పంచాయతీ సిబ్బంది శ్రీసాయి భారతి స్కూల్ మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు యోగ ట్రైనర్స్ కృపాకర్ సౌమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ యోగా మనిషి శారీరక మానసిక ఆరోగ్యాన్ని కాపాడే సాధన అన్నారు రోజువారి



జీవితంలో యోగా భాగం అయితే ఎన్నో వ్యాధులు దూరం అవుతాయి అన్నారు ముఖ్యంగా నేటి యువత యోగ పై ఆసక్తికరచడం అభినందనీయమన్నారు ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి గ్రామంలో ప్రతి పాఠశాలలో వివాహ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు యోగ ట్రైనర్లు కృపాకర్ సౌమ్యశ్రీ పావని తదితరుల ఆధ్వర్యంలో ప్రాథమిక ఆసనాలు శ్వాస నియంత్రణ పద్ధతులు ధ్యానం వంటి అంశాలు ప్రదర్శించారు పిల్లలనుంచి పెద్దల వరకు యోగా చేసే పద్ధతులు ఆచరణలో చూపించి అందరికీ పేరన కలిగించాయి ఈ కార్యక్రమంలో రాగి జావా బిస్కెట్లు పాల్గొన్న వారికి అందించారు.

# రాచపల్లిలో బిజెపి మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ 22**
ఒంటిమిట్ట మండలం రాచగుడి పల్లి పంచాయతీ రాచపల్లి గ్రామంలో శనివారం ఉదయం 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బిజెపి ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా యోగ దినోత్సవం వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా భాను ప్రకాష్ రాజు మాట్లాడుతూ యోగాతో ప్రజలకు ఆరోగ్యం లభిస్తుందన్నారు ప్రజలందరూ యోగాను దినచర్య పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున డిజిటల్ అసిస్టెంట్ దీపిక ఫిషరీస్ ప్రసన్న క్రాంతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ లావణ్య ఏఎన్ఎం జ్యోతి మహిళా పోలీస్ దీపిక సోషల్ వెల్ఫేర్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎగువ పల్నాడు పారిశ్రామికాభివృద్ధే ధ్యేయం..!

- రూ. 4 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం..!

**జనసముద్రం న్యూస్ దుర్గి (బ్యూరో) జూన్ 22.**
వెనకబడిన ఎగువ పల్నాడైన మాచర్ల నియోజకవర్గంలో పారిశ్రామికాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని మాచర్ల రూరల్ మండలం, రాయవరం సివారులోని ఏపీఐఐసీ ( ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌళిక సదుపాయాల కార్పోరేషన్ ) వారి ఎంఎస్ఎంఈ పార్క్ నందు దాదాపు రూ. 4 కోట్ల నిధులతో మౌళిక వసతుల



నిర్మాణాలకు ఎమ్మెల్యే జూలకంటి శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఐఐసీ పార్క్ నందు అన్నీ రకాల మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ పారిశ్రామిక పార్క్ నందు ఫేజ్ -1 కింద ప్రస్తుతానికి దాదాపు రూ. 7 కోట్లతో పనులు నిర్వహించాల్సిన ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందని వెల్లడించారు. నియోజకవర్గంలోని అన్నీరంగాల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నలబోలు శ్రీరామమూర్తి ధర్మపత్ని సీతారావమ్మ సహాయంతో 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

- ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పరివేక్షణలో





**జనసముద్రంన్యూస్, జూన్ 22**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలోప్రతి శనివారం 300 మందికి అన్న ప్రసాద భోజనాలకు ఈ వారం దాతలుగా పేట సన్ని గండ్ల గ్రామ వాస్తవ్యులు నలబోలు బన్నయ్య కుమారుడు శ్రీరామమూర్తి ధర్మపత్ని సీతారావమ్మ వారి కుటుంబ సభ్యులు సహకారంతో అన్న ప్రసాద్ భోజనాలకు సహకారం అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, యక్కల రమాదేవి, సూరే ధనలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, గుండా మహేశ్వరి, మద్దు హైమావతి, కజ్జం రామలక్ష్మి, భవనారి అనంతలక్ష్మి, ఊటుకూరి వాణి, ఆతుకూరి అంజలి, కజ్జం అరుణ, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుడివాడ ప్రజల మంచి కోసం ఎంపీ బాలసౌరీ చేస్తున్న కృషి ఎనలేనిది: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూన్. 22.**



గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జీవన్ రద్ అడ్వాన్సుడ్ మొబైల్ బస్సును ప్రారంభించిన...ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల ప్రజలకు అందుబాటులోకి వచ్చిన....రూ. 3.50కోట్ల అడ్వాన్సుడ్ మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనం ప్రజలందరికీ నాణ్యమైన,మెరుగైన వైద్య సేవలు అందడమే నా లక్ష్యం:ఎంపీ బాలసౌరి రూ. 2.60 కోట్లతో గుడివాడ ప్రభుత్వాసుపత్రిలో సిటీ స్కాన్, సోలార్ వ్యవస్థ ఏర్పాటు:ఎంపీ బాలసౌరి గుడివాడ ప్రజల మంచి కోసం ఎంపీ బాలసౌరీ చేస్తున్న కృషి ఎనలేనిది: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమర్థత, ప్రతిభ కలిగిన బాలసౌరీ సహచర్యంలో ఎన్నో విషయాలు నేర్చుకున్న: ఎమ్మెల్యే రాము ప్రభుత్వ హాస్పిటల్స్ లో ప్రజలందరికీ నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి అన్నారు. భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ రూ. 3.50కోట్ల సి.ఎస్.ఆర్ నిధులతో గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడ్వాన్సుడ్ మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ అండ్ డయాగ్నొస్టిక్ యూనిట్ జీవన్ రద్ బస్సును ఎంపీ వల్లభనేని బాలసౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ బాలసౌరి మాట్లాడుతూ.... క్యాన్సర్ మహమ్మారితో పార్లమెంట్ పరిధిలో వందలాది మంది చనిపోతున్నట్లు నివేదికల ద్వారా గుర్తించి మూడున్నర కోట్ల నిధులతో.... అల్ట్రాసౌండ్, బ్లడ్ టెస్ట్ ఇలా అత్యాధునిక వసతులతో జీవన్ రద్ బస్సులను ప్రజలకు అందుబాటులో తెచ్చామన్నారు. ఇప్పటికే మచిలీపట్నం, పెడనలో నియోజకవర్గాల్లో అందుబాటులోకి వచ్చిన ఈ బస్సు ద్వారా పదుల సంఖ్యలో క్యాన్సర్ బారిన పడిన వారిని ముందస్తుగా గుర్తించి చికిత్స అందిస్తున్నామన్నారు. నా తండ్రి కూడా క్యాన్సర్ వ్యాధితో చికిత్స చేయించుకుంటూ మరణించారని ఆయన చెప్పారు. ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరికి అతి ముఖ్యమైనదనీ, ముందస్తు పరీక్షలు ద్వారా గుర్తించిన వ్యాధులను సులభంగా నియంత్రించవచ్చని ఎంపీ బాలసౌరి పేర్కొన్నారు. కోట్లాది రూపాయల కేంద్ర సిఎస్సార్ నిధులతో గుడివాడతో పాటుగా పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కోటి 85 లక్షలతో సిటీ స్కాన్ మంజూర అయిందని, అదేవిధంగా హాస్పటల్ భవనాల పైన రూ. 76 లక్షలతో అత్యాధునిక సోలార్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీ బాలసౌరి చెప్పారు. ప్రజల మంచి కోసం తాము చేస్తున్న కృషిలో, వైద్యులు, సిబ్బంది అందరూ భాగస్వామ్యులై ఆసుపత్రిల్లో సేవా దృక్పథంతో పనిచేస్తూ వైద్య సేవలు అందించాలని ఎంపీ బాలసౌరి పిలుపునిచ్చారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..... గ్రామాల్లోకి వచ్చే జీవన్ రథ్ బస్సులోని అడ్వాన్సుడ్ వైద్య సేవలను ప్రజలందరూ సమయాన్ని కేటాయించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాన్సర్ లాంటి మహమ్మారులను ముందస్తుగా గుర్తిస్తే, సులభంగా నియంత్రించ వచ్చని ఆయన పేర్కొన్నారు.వందలాది కోట్ల నిధులతో గుడివాడ ప్రజల సుదీర్ఘ సమస్యలను పరిష్కరిస్తున్న ఎంపీ వల్లభనేని బాలసౌరీకు, ప్రజలందరి తరపున ధన్యవాదాలు చెబుతున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. ఎంతో ప్రతిభ, సమర్థత, పరిజ్ఞానం కలిగిన ఎంపీ బాలసౌరి సహచర్యంలో తాను అనేక విషయాలను నేర్చుకున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మార్క్ ఫెడ్ చైర్మన్ బండి రామకృష్ణ, డిసిహెచ్ఎస్ శేషు కుమార్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఆర్డిఓ జి.బాలసుబ్రమణ్యం,హాస్పటల్ సూపరింటెంట్ ఇందిరా దేవి, అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ జోన్స్ దయానంద్, సభ్యులు మరిదు కరుణ, దేవేంద్రుడు, ప్రోగ్రాం ఆఫీసర్ బిందు, పీపీ యూనిట్ వైద్యులు శ్వేత,సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరి జగన్మోహన్రావు, టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, బిజెపి అధ్యక్షుడు ఆర్కే, వైద్య అధికారులు, హాస్పిటల్ వైద్యులు ,సిబ్బంది, పలువురు కూటమి పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్టేడియం గ్రౌండ్ లో యోగాసనాలు వేసిన ఎమ్మెల్యే రాము... అధికార,పట్టణ ప్రముఖులు.

**జన సముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూన్. 22.**



యోగ ఆరోగ్యానికి తారక మంత్రం:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఎన్టీఆర్ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలు... స్టేడియం గ్రౌండ్ లో యోగాసనాలు వేసిన ఎమ్మెల్యే రాము... అధికార,పట్టణ ప్రముఖులు ప్రపంచ రికార్డు సృష్టిస్తూ విశాఖలో యోగా దినోత్సవాలు జరగడం గర్వకారణం:ఎమ్మెల్యే రాము యోగ ఆరోగ్యానికి తారక మంత్రమని, వ్యక్తిత్వ క్రమశిక్షణకు మారుపేరని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు..... యావత్ ప్రపంచం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ప్రధాని మోడీ సమక్షంలో, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచ రికార్డు సృష్టించేలా యోగా దినోత్సవాలు జరగడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శనివారం ఉదయం ఘనంగా జరిగాయి. స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించిన యోగాంధ్రలో ఎమ్మెల్యే రాము, అధికార ప్రముఖులు, విద్యార్థులు, క్రీడాకారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొని ఆసనాలు వేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. యోగా అంటే కేవలం వ్యాయమం మాత్రమే కాదని, యోగా చేయడం ద్వారా క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తుందన్నారు.రోజు యోగా చేయడం ద్వారా శారీరిక ప్రశాంతతతో పాటుగా, అనేక శారీరక రుగ్మతలకు దూరం కావచ్చన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిక జీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకుంటే... అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. టెక్నాలజీతో యోగాలను మిలితం చేసి ప్రజలకు మరింత చెరువ చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. యోగా దినోత్సవాల్లో ఆర్డిఓ జీ.బాలసుబ్రమణ్యం, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్,జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్,టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, లింగం చిట్టిబాబు, తాసిల్దార్ కిరణ్ కుమార్,యోగ గురువు యోగ మిత్ర శ్రీనివాస్, కూటమి పార్టీల నాయకులు,వివిధ వాకర్స్ అసోసియేషన్ల సభ్యులు, పలు స్వచ్ఛంద సంస్థల పెద్దలు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ మండలంలోని మెడికల్ కాలేజ్ తొంబై శాతం పూర్తి చేశామంటూ గ్లోబల్ ప్రచారం చేయిస్తున్న మాజీ ఎం.ఎల్.ఏ కాసుపై మండిపడ్డ యరపతినేని.

**జన సముద్రం న్యూస్ పిడుగురాళ్ల (బ్యూరో) జూన్ 22.**



ఎన్నికల ముందు హడావుడిగా ముప్పై శాతం పూర్తైన కాలేజీ ఎదుట శిలాఫలకం వేయించుకొని తొంబై శాతమంటూ సోషల్ మీడియాలో దండోరా వేయిస్తున్న కాసుకు సరైన అవగాహన లేకపోవడంపై విచారణం వ్యక్తం చేస్తున్నానన్న యరపతినేని... ఎన్నికల సమయంలో కాసు మహేష్ రెడ్డి ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న వ్యక్తికి తాను సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందాంటారా అని ప్రశ్నించిన యరపతినేని... అరకొర పనులు చేయించి పనులు పూర్తైనాయంటూ గగ్గోలు పెట్టడంలో అర్థం లేదన్నారు..కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి పనులు ముమ్మరం చేస్తేనే నేటికి నలభై ఆరు శాతం పూర్తైందన్నారు.. మెడికల్ కాలేజీని పరిశీలించిన యరపతినేనికి అధికారుల ఇచ్చిన నివేదిక ప్రకారం 46శాతం మాత్రమే భవన నిర్మాణాలు జరిగాయని కేవలం ఎన్నికల ప్రచారం కోసం మూలన ఓ బిల్డింగ్ కట్టినంత మాత్రాన 90%పూర్తి కాదని కాసుపై నిప్పులు చెరిగారు.. 2023 సంవత్సరంలోనే పూర్తి కావాల్సిన మెడికల్ కాలేజీని ఎన్నికల ముందు అగ్రిమెంట్ ప్రాజెక్టును 2026వరకు పొడిగించి ఓట్ల కోసం పాకులాడింది నిజమని తెలిసి కూడా ఇటువంటి ప్రచారాలు చేయడం కాసు విజ్ఞతకే వదిలేస్తున్నానన్న యరపతినేని... వైసిపి హయంలో జరిగినటువంటి ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాకుండానే శిలాఫలకాలు వేయించి ప్రజలను మోసం చేయాలనుకున్న మీ తెలివికి ప్రజలు సరైన బుద్ధి చెప్పారని గుర్తుంచుకోవాలన్నారు.. మెడికల్ కాలేజీ పనులు పూర్తి చేసి పల్నాడు ప్రజలకు కానుకగా ఇవ్వడమే మా అధినేత చంద్రబాబు నాయుడు సంకల్పమని,త్వరలోనే హెల్త్ మినిష్టర్ కూడా వచ్చి కాలేజీ పనులను పరిశీలిస్తారని యరపతినేని వివరించారు. 2026 నాటికి మెడికల్ కాలేజీని పూర్తి చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.. పదవులు పోయి ఖాళీగా కూర్చొని పూర్తి అవగహన లేకుండా సెల్ఫీ చాలెంజ్ లంటూ అసత్య ప్రచారాలు చేయడం ద్వారా ఒరిగేదేమీ ఉండదని ముందు కాసు మహేష్ రెడ్డి రాజకీయ సన్యాసం చాలెంజ్ ఏమైందో చెప్పాలని ఘాటుగా విమర్శించారు..

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- లయన్స్ సేవలు ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి...అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి
- అన్నదాత సుఖీభవ...జోన్ ఛైర్మన్ లయన్ షేక్.మహమ్మద్



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 22**

శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో రాయచోటి కాకులారం గ్రామం అడ్లోరివారి పల్లి వాస్తవ్యులు దొమ్మరాజు సుచిత్ర పుట్టినరోజు సందర్భంగా భర్త దొమ్మరాజు మురళీధర్ రాజు ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి తెలిపారు. అనంతరం దాత దొమ్మరాజు మురళీధర్ రాజు మాట్లాడుతూ ఈరోజు నా భార్య దొమ్మరాజు సుచిత్ర పుట్టినరోజు పురస్కరించుకొని నా వంతు గా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్,డిస్ట్రిక్ట్ ఛైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర(బబ్లూ),భాను ప్రకాష్ ,దాత కుటుంబ సభ్యులు దొమ్మరాజు జయచంద్ర రాజు ,రత్నమ్మ ఆశ్రమం మేనేజర్ సుబ్బయ్య,దేవనాథ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పుడు కేసులు పెట్టడంలో ఆంధ్ర రాష్ట్రం మొదటి స్థానం లో ఉన్నది

- వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్న కూటమి ప్రభుత్వం
- ప్రజా సంక్షేమం పట్టని కూటమి ప్రభుత్వం
- వైయస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్



**రాయచోటి జన సముద్రం న్యూస్ జూన్ 22**

వైఎస్ జగన్మోహన్ రెడ్డి పల్నాడులో కూటమి ప్రభుత్వం వేధింపులు తట్టుకోలేక ఉపసర్పంచి కొర్లకుంట నాగమల్లేశ్వర రావు ఆత్మహత్య చేసుకొని చనిపోగా ఆ కుటుంబాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శించడానికి వెళ్లగా వైయస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పల్నాడు యాత్రకు రోడ్డు పొడవున పోలీసులు ఎన్నో ఆంక్షలు పెట్టి జనాన్ని జగన్మోహన్ రెడ్డిని చూడకుండా నిలుపుదల చేయాలని చేయలేకపోగా జగన్మోహన్ రెడ్డి వచ్చారని సంతోషంలో ఒక అభిమాని రవితేజ ఆనే ఆతను పుష్ప సినిమా డైలాగు పకార్డు పట్టుకొని చూపించగా దాన్ని బూతుగా చూపిస్తూ కూటమి ప్రభుత్వం అతనిపై కేసు పెట్టి కోర్టులో అతనికి 24 రోజుల రిమాండ్ విధించారు ఒక అభిమాని తన అభిమానాన్ని ఓ సినిమా డైలాగులు చూపించపోగా సినిమాలో చెబితే చాలా బాగుంటుంది అదే నిజ జీవితంలో ఎవరన్నా వైయస్సార్సీపి అభిమానులు చెబితే తప్ప దానికి 24 రోజులు కోర్టు శిక్ష విధించడం అంటే ఇది ఎంతవరకు న్యాయం ఆంధ్ర రాష్ట్రం పోలీస్ వ్యవస్థ కోర్టులు అన్నీ కూడా ప్రజలకు మంచి చెడును విచారించి సమార్గంలో నడిపించాలన్న సంకల్పంతో పనిచేయకపోగా కూటమి ప్రభుత్వం చెప్పినట్టు తోక ఊపుతూ కేసులు కట్టి కోర్టు పెడుతూ శిక్షలు విధిస్తున్నారు వివేకాకుండా వైయస్సార్సీపీ నాయకుల పైన కార్యకర్తల పైన ఎన్నో తప్పుడు కేసులు పెడుతూ కుటమీ ప్రభుత్వం చేసే పని వదిలి పనిలేని వాడు పిల్లితల కొరిగినట్టు ఉన్నది కూటమి ప్రభుత్వం తీరు సూపర్ సిక్స్ హామీలు ప్రజలకు ఇచ్చిన మాటలు నెరవేర్చకపోగా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఓ నాలుగైదు టీవీ చానళ్ళు కొన్ని పత్రికలు తోడు చేసుకొని ఆ చానల్లో పేపర్లలో తప్పుడు ప్రచారాలు చేయుచుకుంటూ ఆనందం పొందుతున్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు కరోనా కష్టకాలంలో కూడా వాలంటరీ వ్యవస్థను బట్టి ప్రజలకు అన్ని పథకాలను అందించి 99% పథకాల అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి చెందుతుంది కానీ ఈరోజు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కేవలం ఒక్క పర్సెంట్ హామీని నెరవేర్చి అంతా చేసినట్టు డప్పు కొట్టుకుంటూ తిరుగుతున్నారు మీరు నిజమైన ప్రభుత్వం ప్రజా సంక్షేమం వైపు ప్రజలకు మేలు చేయాలి.. నెల్లూరులో ఒక స్కూల్ హెడ్మాస్టర్ కూటమి ప్రభుత్వం చదువుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నదని తన హెడ్మాస్టర్ ఉద్యోగానికి అతను రాజీనామా చేశాడు ఇది కూటమి ప్రభుత్వానికి చెంపదెబ్బ లాంటిది కార్పొరేట్ స్కూళ్లకు కాలేజీలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యను సామాన్యుడికి దూరం చేస్తున్నది కూటమి ప్రభుత్వ నాయకులారా అయ్యా మీరు చేయవలసినది మరచిపోయారా ఆంధ్ర రాష్ట్రంలో మీరు ఇచ్చిన హామీలు ఎన్నో ఉన్నాయి మీరు ప్రజలకు మేలు చేయకపోగా ఎవరో వైయస్సార్సీపి అభిమాని పకార్డులు పట్టుకొని ఉన్నారు ఎవరో సోషల్ మీడియా కుటమీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏమైనా పెడుతున్నారు ఇవి తప్ప మిగతా పని మరిచిపోయినట్టు ఉన్నది కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి స్థాయి నుంచి కార్యకర్త స్థాయి వరకు ఇదే పనిగా పనిచేస్తున్నారే తప్ప ప్రజా సంక్షేమ వైపు అడుగులు వేయడం మరిచారు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుపరుస్తూ కాలం గడుపుతున్నారు ఇలాగే కొనసాగితే ప్రజల మీకు తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారు జగన్మోహన్ రెడ్డి చెప్పినట్టు వై నాట్ 175 ఈ మాటని నిజం చేయడానికి ప్రజలు సంసిద్ధమవుతున్నారు గుర్తుపెట్టుకోండి కూటమి ప్రభుత్వ పాలకులారా త్వరలో మీ కుర్చీలు కదిలే కాలం వస్తున్నది అని వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన యువజన అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి. జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు కిషోర్ దాస్ రెడ్డి. పరశురాం నాయుడు. రెడ్డి కుమార్. అజ్మత్ భాష. పలువురు పాల్గొన్నారు...

# తెలుగు యువత అధ్యక్షులు నాగేంద్ర ఆధ్వర్యంలో నూతన తహసీల్దార్ నటరాజన్ కి సన్మానం



**చిలమత్తూరు జనసముద్రం జూన్ 22:**

తెలుగు దేశం పార్టీ మండల తెలుగు యువత నాయకులు నాగేంద్ర ఆధ్వర్యంలో మండల నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ నటరాజ్ కు శనివారం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ఈ కార్యాలయం ప్రజలు అందరిది అని మండలంలోని ప్రజలు వారి వారి సమస్యలు నేరుగా వచ్చి తనకు చెప్పవచ్చునని అదేవిధంగా కుల,మతాలకు అతీతంగా ప్రజలుకు సేవ చేయడమే మా ద్యేయం అని ప్రజలు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్,బంగారు చలపతి,చిన్నాన్న పల్లి నారాయణస్వామి,కదిరిప్ప, రాము,నాగరాజు,జాకిర్,నవీన్,ముద్దు కృష్ణ,సోము,రాజు,తదితరులు పాల్గొన్నారు,

# శీతక వారి వివాహ నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి జన సముద్రం న్యూస్ జూన్ 22**



రాయచోటి పట్టణం ప్రీతం కళ్యాణ మండపంలో శనివారం రోజు రాయచోటి నియోజకవర్గం చిన్నమండం బలిజపల్లె వాస్తవ్యులు శీతక సిద్దయ్య కుమారుడు సతీష్ వివాహ నిక్షితార్థం వేడుకలకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# యోగ మన దేశ వారసత్వ సంపద






**జిల్లా ఇంచార్జి,జనసముద్రం న్యూస్,జూన్ 22 :**
అల్లూరి జిల్లా, హుకుంపేటతేది జూన్ 22 యోగ మన దేశ వారసత్వ సంపద అని దానిని పరిరక్షించుకోవలసిన అవసరం మన అందరి పై ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి అన్నారు,శనివారం హుకుంపేట మండలం, మఠం పంచాయతి లోని డూరు వీధి ప్రాథమిక పాఠశాల లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు, యోగ అభ్యాసకులతో కలిసి ఆమె యోగ ఆసనాలు చేశారు,విశాఖపట్నం లో ఈ రోజు జరిగిన యోగాంధ్ర గ్రాండ్ సక్సెస్ అయ్యి గిన్నిస్ రికార్డు సొంతం చేసుకోవడం హర్షించ దగ్గ విషయం అన్నారు, సుమారు 25 వేల మంది గిరిజన విద్యార్థులు 108 నిముషాలలో 108 సూర్య నమస్కారాలు చేసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర, రాష్ట్ర మంత్రుల నుంచి ప్రశంసలు పొందారని ఆనందం వ్యక్తం చేశారు, యోగాంధ్ర ను విజయవంతం చేసిన వివిధ వర్గాల ప్రజలకు, విద్యార్థులు, యువత, యోగ అభ్యాసకులకు అభినందనలు తెలిపారు, అనంతరం బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ యోగా అనేది భారతదేశం నుంచి వచ్చిన ఒక తత్త్వశాస్త్రం మాత్రమే కాదు, ప్రపంచానికి ఆరోగ్యాన్ని, శాంతిని అందించే మార్గం." అన్నారు,జూన్ 21– అంతర్జాతీయ యోగ దినోత్సవంగా ప్రకటించడంలో భారత ప్రధాని మోదీ గారి పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు,
2014లో ఐక్యరాజ్య సమితిలో మోదీ గారు ప్రతిపాదించిన వెంటనే, 177 దేశాలు మద్దతు తెలిపాయన్నారు,
అప్పటినుంచి ప్రతి సంవత్సరం జూన్ 21ను "అంతర్జాతీయ యోగ దినోత్సవంగా" జరుపుకుంటున్నామని అన్నారు,
ఈ కార్యక్రమం లో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవి కుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, మహిళ మోర్చా అధ్యక్షులు తాంగుల సత్యవతి, వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ప్రతినీదులు రామ చంద్రయ్య, బాలకృష్ణ, ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి శివ కృష్ణ, సచివాలయం సిబ్బంది, ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది, డూరు వీధి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,పిసా కమిటీ అధ్యక్షా, కార్యర్శులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు..

# విజయవంతంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించిన ముటుకూరు సచివాలయ సిబ్బంది

**జనసముద్రం న్యూస్ దుర్గి (బ్యూరో) జూన్ 22 :**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో ముటుకూరు గ్రామ పంచాయతీ సెక్రటరీ తన్నూరు గజేంద్రనాథ్ మరియు సచివాలయ సిబ్బంది. గ్రామ పెద్దల సహకారంతో యోగేంద్ర కార్యక్రమం గ్రామంలో అనేక చోట్ల విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజేంద్రనాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడానికి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది. అలాగే పాఠశాల విద్యార్థులు,
ఉపాధ్యాయులు ఎంతగానో ఉత్సాహం చూపించిన విధానంతనకు ఎంతగానో సంతోషం కలగజేసిందని అలాగే ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం యోగా చేయడం ద్వారా మెదడులోని ఆలోచనల ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా జీవిస్తారని ఆయన తెలియజేశారు. తదనంతరం సచివాలయ సిబ్బంది. ద్వారా మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ అసిస్టెంట్ రాజకుమార్ యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పాఠశాల విద్యార్థులకు అనేక యోగాసనాలను నేర్పించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెల్ఫేర్ అసిస్టెంట్ రాంబాబు ద్వారా యోగేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.




అలాగే పాఠశాలలోని విద్యార్థులకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేశారు. అలాగే పీహెచ్ లో ఎ ఎన్ యమ్ విజయ పి మల్లేశ్వరి ద్వారా యోగేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించి యోగ వల్ల కలిగే అనేక ప్రయోజనాలను తెలియజేసే యోగాసనాలు నేర్పించారు. అలాగే ఎస్సీ కాలనీలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ కుమార్ ద్వారా యోగేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించి ఎస్సీ కాలనీ వాసులకు యోగ వల్ల శరీరం దృఢత్వంతో ఆరోగ్యంగా జీవిస్తారని వారు తెలియజేశారు.
అలాగేసచివాలయంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులతో సచివాలయ సిబ్బంది. యోగేంద్ర కార్యక్రమం నిర్వహించి ప్రతిరోజు యోగా చేయడం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను తెలియజేసి అనేక యోగ హసనాలు నేర్పించి ప్రతిరోజు యోగా చేసి తమ ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని సచివాలయ సిబ్బంది. తెలియజేశారు. తదనంతరం గ్రామ సర్పంచ్ గణపాటి చెన్నై మాట్లాడుతూ ముట్టుకూరు గ్రామ ప్రజలు ఇలాంటి అనేక మంచి కార్యక్రమాల్లో పాల్గొనితమ గ్రామ ప్రజలు అభివృద్ధిలో ముందుకు అడుగులు వేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొండపాటి చెన్నయ్య, లింగా పుల్లయ్య, నేలవెల్లి సుబ్బారావు, మండల పరిషత్ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యా కమిటీ చైర్మన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎస్సీ కాలనీవాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోటా వైరస్ వ్యాధి నిరోధక టీకాలపై ప్రజలలో అవగాహన కల్పించాలి

## జిల్లా వైద్యాధికారి డా. రవిరాథోడ్

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్.22**
మహబూబాబాద్, జిల్లా లో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. రవిరాథోడ్ ఆద్వర్యంలో శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రోటా వైరస్ రెండు డోసుల వయల్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా డా. రవిరాథోడ్ మాట్లాడుతూ, రోటా వైరస్ చిన్న పిల్లల్లో తీవ్రమైన డయేరియా కలిగించే ప్రమాదకరమైన వైరస్‌గా పేర్కొన్నారు. 5 ఏళ్ల లోపు వారిలో ఇది మరణాలు కలిగించే ప్రధాన కారణాలలో ఒకటని, దీని నివారణకు రోటా వైరస్ టీకా అత్యంత ప్రభావవంతమైనదని తెలిపారు.
తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఈ టీకాను



వేయించుకోవాలని సూచించారు. మొదటి డోసు 6 వారాల వయస్సులో లో, రెండవ డోస్ 10 వారాల వయస్సు లో, మూడవ డోస్ 14 వారాల వయస్సులో తప్పకుండ ఈ టీకాను ఇప్పించాలని ఆయన పేరుకొన్నారు.
జిల్లా డిఐఓ డాక్టర్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ
ఈ టీకా వేయించడం వలన రోటా వైరస్ వల్ల వచ్చే తీవ్రమైన డయేరియా నివారించవచ్చని,
ఆసుపత్రుల్లో చేర్పు అవసరాన్ని తగ్గించవచ్చని, చిన్నారుల ఆరోగ్యాన్ని మెరుగుపర్చవచ్చని ఆయన తెలిపారు. ప్రజలలో అవగాహన పెంచడానికి స్థానిక ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సమాచారాన్ని అందిస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమములో డిఐఓ డాక్టర్ లక్ష్మినారాయణ, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనిక, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సూపర్వైజర్ లు రవి, పుష్పలీల, ఆరోగ్యకార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్ జూన్ 22**
మహబూబాబాద్ జిల్లా తొరూర్ మండల కేంద్రంలో స్థానిక నితిన్ భవన్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు వికాస తరంగిణి డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రాజేందర్‌రెడ్డివందేమాతరంఫౌండేషన్‌వ్యవస్థాపకులు రవీందర్ రావు మెడికల్ ఆఫీసర్ లు పాల్గొన్నారు. వారుమాట్లాడుతూ యోగాసనాలు చేస్తే.శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు
అంతేకాకుండా మానసిక ప్రశాంతత, మనస్సు చురుకుగా ఉంటుంది.ఇప్పుడు ఎక్కువగా జిమ్, వర్కౌట్స్ కంటే యోగాసనా లపైనే ఇంట్రెస్ట్ ఎక్కువ



చూపిస్తున్నారు.చాలామంది,యోగాకుసంబంధించిన ,విన్యాసాలు వ్యక్తులను శారీరకంగా, మానసికంగా దృఢంగా మార్చడంలో చాలా ప్రభావవంతంగా పని చేస్తుంది అన్నారు.



విద్యార్థులకుయోగపోటీలునిర్వహించే బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యోగ టీచర్ మురళీకృష్ణ . స్పందన వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

# అక్కిరెడ్డి కి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ లు, బూత్ ఇన్చార్జ్ లు

**జనసముద్రంన్యూస్, జూన్ 22, మాచర్ల**
ఈనెల 23వ తేదీన పుట్టిన రోజు జరుపుకుంటున్న మాచర్ల నియోజకవర్గ యువ నాయకులు
జూలకంటి అక్కిరెడ్డి కి 21వ తేదీ అనగా శనివారం మాచర్ల పట్టణ మాజీ కౌన్సిలర్ లు, బూత్ ఇన్చార్జ్ లుముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



# సంపూర్ణ ఆరోగ్యానికి యోగ




**జనసముద్రం న్యూస్ కొత్తగూడ (జూన్ 22 )**
కొత్తగూడ మండలంలోని ఓటాయి జడ్.పి.హెచ్.ఎస్ లో శనివారం యోగా దినోత్సవం సందర్భంగా వన ప్రేమి జన ప్రేమి డాక్టర్ పుల్సంసాంబయ్య సైన్స్ టీచర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి యోగాసనాలు వేశారు ప్రతిరోజు యోగా చేయడం వలన మానవ శరీరంలోనికి ఏ రకమైన రోగాలు రాకుండా అరికట్టడానికిమానవశరీరందృఢత్వానికిఉపయోగపడుతు ఒదని యోగా చేయడం వల్ల ఏ వయసు వారు అయిన ఆరోగ్యంగాఉంటారనిపాఠశాలవిద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులతో పాటుగా యోగాసనాలు వేసారూ
యోగాను ప్రపంచానికి తెలియజేసిన ఘనత భారతదేశానిదని వన ప్రేమి జనప్రేమి సాంబయ్య అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు అజ్మీర కోటేశ్వర్ ఉపాధ్యాయులు భూక్య దశరథ్ కుమార్ ఇస్లావత్ రాజు. భూక్య రమేష్. దనసరి సుధాకర్. రావుల రమా పి నబోయిన శ్యామల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ యోగ దినోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్



**జనసముద్రం న్యూస్ నల్గొండ జూన్ 22**
అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో మిషన్ పరివర్తన్ యాంటీ డ్రగ్ వారోత్స వాలలో భాగంగా యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ హాజరై మాట్లాడుతూ యోగ అనేది పురాతన ఆధ్యాత్మిక అబ్యాసం అని యోగ చేయడం ద్వార మనసు శరీరానికి ఏక దాటిపై తీసుకోని రావచ్చని అన్నారు యోగ ధాన్యం చేయడం ద్వార ఆందోళన వత్తిడి తగ్గి శరీరంలో నూతన ఉత్తేజాన్ని నింపుటకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్ డీఎస్పీ శివరాం రెడ్డి ఏ. ఆర్ డిఎస్పీ శ్రీనివాస్ సీఐలు ఆర్ ఐలు ఎస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# మహబూబాబాద్ జిల్లా లో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు

**జనసముద్ర న్యూస్ జూన్22:**
మహబూబాబాద్ జిల్లా విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వబ్రహ్మణ ముద్దుబిడ్డ తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ బ్రహ్మశ్రీ కొత్తపెల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా నూతనంగా మహబుబాబాద్ లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా కేసముద్రం రోడ్డు లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్ర ఆవిష్కరణ చేశారు.తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినరు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర వహించిన గోప్పవ్యక్తి జయశంకర్ అని కొనియడారు.
14 వ వర్ధంతిని పురస్కరించుకొని సారుకు ఘనమైన నివాళ్ళు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివిధ పార్టీలకు వివరించి ప్రజలను ప్రజాచైతన్యం కల్పించి సకలజనులను భాగస్వాములను



చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసి తెలంగాణ రాకముందు 21/06/2011 లో స్వర్గస్థులైనారు....అని తెలిపారు మరియు తెలంగాణ సాధన లో తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన సారుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సారుకు తెలంగాణ జాతిపిత గా గుర్తించి సారు ను గౌరవించాలని అదే సరైన గౌరవం అని రాష్ట్ర పాలకులకు డిమాండ్ చేశారు.... కార్యక్రమంలో జిల్లా సంఘం నాయకులు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు స్వర్ణకారులు పాల్గొనడం జరిగింది....

# బాణాకచర్ల ప్రాజెక్టు ను కేంద్రం అడ్డుకువాలి పూస శ్రీనివాస్




**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా .జూన్22::**
భువనగిరి పట్టణం లోని స్థానిక బాబు జగ్జీవన్ చౌరస్తా లొ శివ సేన ఆధ్వర్యంలో దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడు తు తెలంగాణ రాష్ట్ర ప్రేయజనాలుకు విరుద్ధం గా బనక చర్ల ప్రాజెక్టు ప్రతి పదన చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాజెక్టు కట్టడం అన్యాయం అని తెలిపారు 2014 పునర్ విభజన చట్టం వ్యతిరేకంగా చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయానికి బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం అడ్డుకోవాలని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ గారు కేంద్రానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గున్ని వారికి సంగిభావం తెలియజేశారు. పవన్ కళ్యాణ్. బాల మల్లేష్. శేఖర్. సతీష్. సత్యనారాయణ తదితరులు పాల్గున్నారు.

# గ్రంధాలయం అభివృద్ధి కి కృషి చేస్తా..ఎండీ రియాజ్



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా జూన్22:**
భువనగిరి పట్టణం లోని గ్రంధాలయం ను సందర్శించిన రాష్ట్ర గ్రంధాలయం చైర్మన్ ఎండీ రియాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడు తు యాదాద్రి భువనగిరి జిల్లా లోని అన్ని గ్రంధాలయ లకు మౌలిక వసతులు మరియు కావలసిన బుక్స్ ను అందుబాటులో ఉండే విదంగా కృషి చస్తా అని హమి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ గారు వారికీ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు జిల్లా తరుపున వారికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లొ గ్రంధాలయం సెక్రటరీ సుదీర్ బాబు తదితరులు పాల్గున్నారు.

# రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి కి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల జూన్ 22 జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా నియమితులైన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో తనకు కేటాయించిన చాంబర్ లో ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



## యాదగిరిగుట్ట డిపో మేనేజర్ వినతి పత్రం.

### తన గ్రామం వలిగొండ మండలం కెరిచి పల్లికి బస్సు ను పునర్ ప్రారంభించుకున్న మహిళా నాయకురాలు మంజుల నాగరాజు





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా.:**
గత కొన్ని రోజులు గా వలిగొండ మండల మహిళా నాయకురాలు మద్దెల మంజుల నాగరాజు, వారి గ్రామ ప్రజల ఆధ్వరంలోలో వారి గ్రామానికి బస్ ను పునర్ ప్రారంభించలని పోరాటం చేస్తున్నారు. దీని గురించి 30.05.2025 రోజు యాదగిరి గుట్ట డిపో మేనేజర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది
మరియు 02.06.2025 రోజు ఉప్పల్ డిపో మేనేజర్ గారికి మా గ్రామ ప్రజలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ప్రస్తుతము స్కూల్స్ , కాలేజెస్ ప్రారంభం అయినాయి.. మా గ్రామ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ వర్షాకాలంలో వృద్ధులు మహిళలు ఆసుపత్రులకు వెళ్లడానికి చాలా ఇబ్బందుల పాలు అవుతున్నారు అని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈరోజు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ని తమ గ్రామ ప్రజలు, జంగయ్య, వనజమ్మ, మల్లయ్య, వెంకటేష్, అశోక్, శ్రీములు, మహేష్, అమరేందర్, జంగారెడ్డి, అలివేల, రాములమ్మ, పరుశరాములు, ఉమ, బాలమ్మ తో కలిసి తమ ఊరికి బస్సును పునరుద్దించాలని డిమాండ్ చేయగా. యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సోమవారం నుంచి బస్సును పునరుద్ధరిస్తున్నట్టుగా హామీ ఇచ్చారు. తమ ఊరి నాయకురాలు మాజీ సర్పంచ్ మంజుల నాగరాజు యొక్క పోరాటంతో బస్సును పునరుద్దించడం వల్ల గ్రామ ప్రజలు ఆమెను ఘనంగా సన్మానించారు. డిపో మేనేజర్ ఇక నిర్ణయం పట్ల సానుకూలంగా స్పందించారు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంజుల నాగరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు గ్రామ నాయకులు మహిళా నాయకులు మరియు డిపో మేనేజర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ స్మశాన వాటిక ఆక్రమణపై వినతి పత్రం అందజేసిన బింగి శ్రీనివాస్

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(జూన్.22) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండలం గూడూరు గ్రామ ఎస్సీ స్మశాన వాటిక ఆక్రమణపై తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ చైర్మన్ కి,జిల్లా కలెక్టర్ కి శనివారం రోజున జిల్లా కేంద్రంలో వినతి పత్రం అందజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్.వారితోపాటు భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇటుకల దేవేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## పెద్దేముల్ మండల కేంద్రంలో ఉచితంగా కంది విత్తనాలు పంపిణి చేసిన కోట్‌పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూన్22)**
జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా పెద్దేముల్ మండల కేంద్రంలో మంబాపూర్ గ్రామంలో రైతు వేదికలో రైతులకు ఉచ్చితంగా కంది విత్తనాలు పంపిణి చేసిన కోట్‌పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి,మరియు పెద్దెముల్ గ్రామములోని రైతు వేదికలో కంది విత్తనాలు పంపిణి చేసిన పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమములో మైఫూజ్,మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎక్బాల్,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, కుమ్మరి సాయిలు,ఏఈవోలు వినయ్,చంద్రకళ, తేజస్విని,స్వాతి,శివరాత్,పలువురు మండల రైతులు పాల్గొన్నారు.

## ఎరుకల సమస్యలపై వినతి పత్రం అందజేసిన కూతాడి సురేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.22, జనసముద్రం న్యూస్**
యాదాద్రి భువనగిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ పర్యటన సందర్భంగా శనివారం రోజున భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీ సమస్యల పైన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఎస్సీ,ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు సభ్యులు జిల్లా శంకర్ తదితరులు హాజరైనారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న ఎరుకల సమస్యల పైన వినతి పత్రం అందజేసిన తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కూతాడి సురేష్.వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి యాదగిరి ఉన్నారు.




## గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరల ఉద్యమం ప్రారంభించిన మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.22)జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమంలి ప్రారంభించిన ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ మోడీ బిల్డింగ్ లో ఉత్తరలాను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకులు ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల, కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి తేదీ 20/06/2025 నాడు 86వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

## మనం చేసే చిన్న సహాయం మూడు కుటుంబాల జీవితాలను నిలబెట్టగలదు

## తనయుడి కోసం తల్లిదండ్రుల ఆరాటం రెండు నెలలుగా జీవితం కోసం పోరాటం

**(ఖానాపూర్ నియోజకవర్గం)**
**జనసముద్రం న్యూస్ జూన్ 22**
మానవ జీవితంలో ఎవరి జీవితం ఎప్పుడు ఎలా మలుపు తిరుగుతుందో తెలియదు అలాంటి సమయంలో ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే చేయి ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. మనం ఇచ్చే చిన్న సహాయం, ఒక జీవితాన్ని నిలబెట్టగలదు. సుదర్శన్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ, ఈ క్లిష్ట సమయంలో సుదర్శన్ అతని కుటుంబానికి అండగా నిలబడదాం. మన సంఘీభావం, సహాయం అతనికి కొత్త జీవితాన్ని ప్రసాదిస్తుంది.
త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. దాతలు ముందుకు వచ్చి అతనికి సహాయం చేస్తారని ఆశిస్తూ. మీ జన సముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గం రిపోర్టర్
వివరాల్లోకి వెళితే ఏప్రిల్ 16 వ తేదీన లక్షటిపేట





ఉత్కూర్ చౌరస్తాలో ని స్కూటీ బైక్ రెండు ఢీకొనడంతో లక్షేటిపేట మండలం వెంకట్రావు పేట గ్రామం వాసి ఆసం సుదర్శన్ S/O ఆసం రమేష్,అనే వ్యక్తి తీవ్ర గాయాలతో కరీంనగర్ లోని ఒక మల్టీస్పెషల్టి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆసుపత్రి ఖర్చులు ఇప్పటివరకు 15 లక్షలకు పైన ఖర్చు అవ్వడంతో అతని తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు ఒక్కడే కుమారుడు కావడంతో వారి వద్ద ఉన్న అన్ని రకాల వస్తువులను అమ్మి దావకాణ ఖర్చులకు సమకూర్చారు ఇప్పుడు వారికి సహాయం చేసే దాతలు ఎవరైనా ఉంటే ఈ నెంబర్ 9618225744 కు ఫోన్ పే , జీ పి,కానీ చేసి మీ సహాయంతో వారికి కొత్త జీవితాన్ని చేకూర్చాలని కోరుతున్నాము.

## రైతు భరోసా వేయకుంటే మరో పోరాటం.

## పంట పొలాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

**మహేశ్వరం, జూన్ 22,జనసముద్రం న్యూస్:**
రైతులకు రైతు భరోసాను వేయకుంటే రైతుల పక్షాన మరోపోరాటానికిశ్రీకారం చుడతామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.
శనివారం మహేశ్వరం మండల పరిధిలోని డబిల్ గూడ గ్రామంలో ధార జంగయ్య, బాలరాజ్ వ్యవసాయ పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతుల పొలాల్లో రైతుల దగ్గరికి వెళ్లి స్వయాన రైతుల బాధలను తెలుసుకున్నారు. రైతులు రైతుబంధు వేయకున్న మా పంటలను మేము సాగు చేసుకుంటున్నామని తెలిపారు.
గత కేసీఆర్ ప్రభుత్వంలో రైతుబంధువేసి రైతుల కష్టాలనుతీర్చారని రైతులు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరం లో ఉన్న రైతులు ఏం పాపం చేశారని ప్రభుత్వం రైతుబంధు వేయడం లేదని ఆమె ప్రశ్నించారు. రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, సంగారెడ్డి జిల్లాలోని 19 మండలాల



రైతులకు రైతు భరోసాను ఆపేసి కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణికి పాల్పడుతుందని ఆమె ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లాలో ఎక్కువ శాతం మంది రైతులు వ్యవసాయం పైన ఆధారపడి జీవిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రైతు బాధలు తెలిసిన మాజీ సీఎం కేసీఆర్ గతంలో సమయానికి రైతు భరోసాను అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో అధికారంలోకి రావడం జరిగిందని ఆమె మండిపడ్డారు. రైతులకు ఎకరాకు 15 వేలు ఇస్తామని చెప్పి 12 వేలు మాత్రమే ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ 12 వేలను కూడా రైతుల అకౌంట్లో వేయడం లేదని ఆమె తెలిపారు. రైతు భరోసా పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన ఇంతవరకు ఎటువంటి హామీ ఇవ్వడం లేదని ఆమె అన్నారు. కేబినెట్ మీటింగ్ లో చర్చించి రంగారెడ్డి జిల్లా రైతులకు న్యాయం చేయాలని లేకపోతే ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, మంత్రి రాజేష్, లింగయ్య నాయక్, దేవుళ్ళ నాయక్, సుధాకర్ రెడ్డి, అంబయ్య యాదవ్, బి. శ్రీశైలం, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ రంగారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం నాయకులుఏకులరాములు, బొర్ర కరుణాకర్ రైతులు పాల్గొన్నారు.

## సీరోల్ మండలం చింతపల్లి గ్రామపంచాయతీ పరిధిలోలోని కొత్త తండాలో ఇందిరమ్మ ఇల్లు ప్రొసిడింగ్ ఆర్డర్ కాపీలు ఇచ్చి భూమి పూజ కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్)**
సీరోల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో శివారు కొత్త తండలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు మంజూరైన లబ్ధిదారుల ఇలు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు,
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీరోలు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బూడిగే లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో చింతపల్లి గ్రామ నుండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల మహేష్ గౌడ్ , కాపల్లి బ్యాంకు సొసైటీ డైరెక్టర్ భూక్యా సైదులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్ర యాకయ్య దిరావత్ కోటి చిర్రా అశోక్ వెంకటేష్ మూడు రవీందర్ భానుతు సతీష్ భూక్యా సుందర్ బలేగేట్ వసంతరావు ధీరావత్ రమేష్ మరియు పంచాయతీ కార్యదర్శి రమ్యశ్రీ అయ్యగారు పెద్దోజు వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అయినా తేజవత్ కళ్యాణి ఇస్లావత్ జ్యోతి మరియు తండా ప్రజలు అతిథులుగా హాజరై భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు,
ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు, అదేవిధంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పలు రకాల సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు, గత 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామంలో ఒక్క ఇల్లు కూడా మంజూరుచేయలేదనికాంగ్రెస్ప్రభుత్వం లబ్ధిదారులకు ఇస్తున్న ఇల్లులు గురించి కావాలని ప్రభుత్వం పై సత్య దూరమైన మాటలు మాట్లాడుతున్నారని లబ్ధిదారులకు పక్కదారు పట్టించే విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు,10 సంవత్సరాలు పాటు పేద ప్రజలకు ఇల్లులు ఇవ్వకుండా కాలయాపన చేసి కాంగ్రెస్







ప్రభుత్వం ఇల్లులు ఇస్తుంటే ప్రతిపక్ష పార్టీలు ప్రజలను గందరగోళం చేస్తున్నారని తెలిపారు,,
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మనసాన్ పల్లి అంబేద్కర్ కూడలిని అభివృద్ధి చేస్తాం.

- ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి.
- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

**మహేశ్వరం, జూన్ 21, జనసముద్రం న్యూస్:**
మన్ సాన్ పల్లి అంబేద్కర్ కూడలి ని త్వరలోనే అభివృద్ధి పరుస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. శనివారం మన్ సాన్ పల్లి అంబేద్కర్ కూడలి రోడ్డు ప్రమాదంలో ధ్వంసం కావడంతో శనివారం ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..
ముందు తరాలకు ఈ మన్ సాన్ పల్లి కూడలి ఎంతగానో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని ఆమె తెలిపారు.



ఈ చౌరస్తా ట్రాఫిక్ రద్దీతో ప్రజలు నిత్యం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు. ఈ కూడలిని, రోడ్డును అభివృద్ధి పరుస్తే ట్రాఫిక్ సమస్య తీరుతుందని ఆమె తెలిపారు. దుబ్బచర్ల వైపు, నాగారం వైపు, మన్ సాన్ పల్లి, అమీర్ పేట్ వెళ్లే ఫోర్ లైన్ల రోడ్డుగా మారుస్తామని ఆమె తెలిపారు. మన్ సాన్ పల్లి అంబేద్కర్ కూడలి పనులను తొందరలోనే పనులను ప్రారంభించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, లింగం, అంబయ్య యాదవ్, దేవులా నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు ఏ కుల రాములు, డబిల్ గూడ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ధార జంగయ్య, డిఈ అనిల్ కుమార్, ఏఈ రాంప్రసాద్ రెడ్డి ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ కిట్టు అందించిన ట్రస్టు చైర్మన్ వైయస్సార్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జూన్.22)జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మండల మర్పల్లిగుడలోని ఏఎస్ క్రికెట్ గ్రౌండ్ వద్ద ప్రిమియర్ లీగ్ ద్వార జరుగుతున్న టొర్నమేంటుకు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమన్ని ప్రారంభించిన వైయస్సార్.ఈ కార్యక్రమంలో భాగంగా వైయస్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో క్రిడాకారులకు క్రికెట్ కిట్టు అందించిన బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీ ఎంపీపి ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మర్పల్లిగుడ మాజీ ఉప సర్పంచ్ మాయ నరేష్ మరియు గ్రామ వాసులు తదితరులు



# యోగాతో అందరికీ ఆరోగ్యం:: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్.22**

మహబూబాబాద్, జిల్లా లో యోగ సాధన ప్రతి ఒక్కరి జీవితం లో భాగం కావాలని, యోగా తోనే ఆరోగ్యంగా ఉంటారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ఆయుష్ శాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్ బత్తిని, జిల్లా అధికారులతో కలిసి యోగ కార్యాక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి యోగ కార్యక్రమాన్ని ప్రారభించారు.

ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించేందుకు యోగా గొప్ప మార్గమని, రోజూ కొన్ని నిమిషాలు యోగాకు కేటాయించడం ద్వారా ఎన్నో రకాల ఆరోగ్య సమస్యల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు సంకల్పం తీసుకొవాలని ప్రతి ఒక్కరూ వారి జీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు. యోగ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని



మెరుగుపరచడంలో సహాయపడుతుందని... యోగ ఆసనాలు చేయడం వల్ల ఒత్తిడి తగ్గి..ఏకాగ్రత, రోగనిరోధక శక్తి కూడా పెంచుతుందన్నారు.

జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్ బత్తిని మాట్లాడుతూ సమస్యలతో జీవనం సాగిస్తున్న తరుణంలో వాటిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగా సాధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనేక శారీరక,ఆరోగ్య ప్రయోజనాలను అందించే యోగ అందరి జీవితం లో ఒక భాగం కావాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం వేళలా కొంత సమయాన్ని కేటాయిస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, యోగ చేయడం వలన పలు రకాల వ్యాధులు దరి చేరకుండానే



ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు.

ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ జిల్లా అధికారులు, తదితరులతో కలిసి యోగాసనాలు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, డి.ఎస్.ఓ ప్రేం కుమార్, జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, నాచురోపతి డాక్టర్ యశస్విని,డిస్టిక్ప్రోగ్రాంమేనేజర్శ్రావణ్ కుమార్, యోగా ఇన్స్ట్రక్టర్ డాక్టర్ హేమ సుందర్,ప్రియాంక, లావణ్య, కమల్, అనిల్, డిప్యూటీ మాస్ మీడియా కో.ఆర్డినేటర్ కొప్పు ప్రసాద్, జిల్లా సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ లో అంతర్జాతీయ యోగ డే పాల్గొన్న సిఐ

**దేవరకొండ జనసముద్రం న్యూస్ జూన్.22**

అంతర్జాతీయ యోగడే సందర్బంగా స్పోర్ట్స్ భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో దేవరకొండ సిఐ నరసింహులుపాల్గొనియోగశారీరక.మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందని చిన్నారులు యోగ సాధనను బాల్యం నుంచే అలవర్చుకోవాలని సూచించారు అనంతరం గురువుల ఆధ్వర్యంలో యోగ ఆసనాలు వేసి చూపించారు ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ రెడ్డి ఎన్విటీ తదితరులు పాల్గొన్నారు



# శ్రీవారి క్షేత్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం







**ద్వారకాతిరుమల ,జనసముద్రం న్యూస్ జూన్ 22.**

ద్వారకాతిరుమల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీవారి సన్నిధిలో శనివారం యోగ డే కార్యక్రమాలను నిర్వహించారు ముందుగా దేవస్థానం ఈవో ఎన్ వి ఎస్ మూర్తి ఆలయ అధికారులు మరియు సిబ్బంది విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు అనంతరం యోగ పై భక్తులకు అవగాహన కల్పించేలా ర్యాలీ నిర్వహించారు కొండపైన కళ్యాణమండపంలో యోగాసనాలు వేశారు ఈవో మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరు తమ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలన్నారు యోగా చేయడం ద్వారా మెదడులోని ఆలోచనలు ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యంగా జీవిస్తారని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో విద్యార్థులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహ ఆవిష్కరణ "

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ జూన్ 22**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో బస్టాండ్ సెంటర్ లో కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 21న జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ సమీపంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడినది .ఈ కార్యక్రమానికి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా ,వాకర్స్ అసోసియేషన్ నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ ......

తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను రేకెత్తించిన వారిలో ప్రొఫెసర్ జయశంకర్ ప్రథముడు అని, తన యొక్క రచనల ద్వారా భావ వ్యాప్తిని తెలంగాణ ప్రజలలో రగిలించి ఉద్యమ తీవ్రతను పెంచడంలో సఫలీకృతుడైనాడు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలకులు జయశంకర్ సార్ ని ,వారి సిద్ధాంతాలను మరిచిపోయినట్లుగా అనిపిస్తుంది .తెలంగాణలో రాబోయే తరం జయశంకర్ రచనలను వారి సిద్ధాంతాలను గుర్తుపెట్టుకోవాలని, ఆచరించాలని ఈ బస్టాండు



ప్రాంతాన్ని జయశంకర్ జంక్షన్ గా నామకరణం చేశారు. ప్రజలందరూ ఈ ప్రాంతాన్ని జయశంకర్ సార్ జంక్షన్ గా పిలవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ,వైస్ ఛైర్మన్ మార్నేని వెంకన్న, ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ నెహ్రూ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య ,కోశాధికారి సోమ విష్ణువర్ధన్ , సలహాదారులు మైస నాగయ్య, టిపిజెఎం నాయకుడు మైస శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తెలంగాణ ఉద్యమకారుడు మహమ్మద్ ఫరీద్ ,వహీద్, శంతన్ రామరాజు ,ఆరుద్ర పరమాత్మ చారి, టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా అధ్యక్షులు బలాస్తీ రమేష్, రాచకొండ ఉపేందర్ పి ఆర్ టి యు నాయకుడు హల్యానాయక్ ,డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ రాజు, ఎంఆర్పిఎస్ నాయకుడు సోమారపు వీరస్వామి, బాలికల కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం, వాకర్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కూరాకుల భారతి పిట్టల రాము కోటా సుధాకర్ ,పెద్ది వెంకన్న , సైదులు రెడ్డి,నట్టె రవి, దుగ్గి గోపాల్ ,జానీ ,వెంకట్ నాయక్ గోనే శ్యామ్ రావు , పెండ్లి అశోక్ ,వి.శ్రీనివాస్ , మద్దెర్ల రాజన్న ,మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

**ఈ కార్యక్రమం కంటే ముందుగా...**

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు అనగా జూన్ 21న స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 6 గంటల నుండి ఏడున్నర గంటల వరకు యోగా కార్యక్రమము నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి యోగ గురువు ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ జె వి ఎన్ చారి విచ్చేసి, హాజరైన యోగా సాధకులతో యోగా కార్యక్రమాలను నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవాధ్యక్షులు డా" డోలి సత్యనారాయణ గౌరవ సలహాదారులుమైస నాగయ్య అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి లక్ష్మయ్య, కోశాధికారి విష్ణువర్ధన్, వాకర్స్ యోగా గురువు పరమేశ్వర్ ఇంకనూ 50 మంది వాకర్ మిత్రులు యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు.

**ద్వారకాతిరుమల, జనసముద్రం న్యూస్ జూన్ 22.**

ద్వారకాతిరుమల మండలం మారంపల్లి గ్రామ సచివాలయం వద్ద అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగాసనాలు వేస్తున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ ప్రతిరోజు యోగ చేయటం వలన ఆరోగ్యానికి మంచిదని యోగాతో ఆరోగ్యంతో పాటు మెదడుకు చురుకుగా పని చేస్తుందని వివరించారు విద్యార్థులకు మరియు గ్రామస్తులకు పలు సూచనలను చేశారు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి పాతూరి రాధా లక్ష్మి గ్రామ పార్టీ నాయకులు నాదెండ్ల వేణు



నాదెళ్ల సురేంద్రనాథ్ చౌదరి పాతూరి సహోదయ పంచాయతీకార్యదర్శి నారాయణ మరియు సచివాలయం సిబ్బంది పంచాయతీ సిబ్బంది

ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎగువ పల్నాడు పారిశ్రామికాభివృద్ధే ధ్యేయం..!

## రూ. 4 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం..!



**జనసముద్రం న్యూస్ దుర్గి (బ్యూరో) జూన్ 22.**

వెనకబడిన ఎగువ పల్నాడైన మాచర్ల నియోజకవర్గంలో పారిశ్రామికాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని మాచర్ల రూరల్ మండలం, రాయవరం సివారులోని ఏపీఐఐసీ(ఆంధ్రప్రదేశ్పారిశ్రామిక మౌళిక సదుపాయాల కార్పోరేషన్ ) వారి ఎంఎస్ఎంఈ పార్క్ నందు దాదాపు రూ. 4 కోట్ల నిధులతో మౌళిక వసతుల నిర్మాణాలకు ఎమ్మెల్యే జూలకంటి శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, పనులు ప్రారంభించారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఐఐసీ పార్క్ నందు అన్నీ రకాల మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ పారిశ్రామిక పార్క్ నందు ఫేజ్ -1 కింద ప్రస్తుతానికి దాదాపు రూ. 7 కోట్లతో పనులు నిర్వహించాల్సిన ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందని వెల్లడించారు. నియోజకవర్గంలోనిఅన్నీరంగాలఔత్సాహికపారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగ ఆధారం

## మల్లెల శ్రీనివాసరావు,జైలర్, మహబూబాబాద్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్ 22**

మహబూబాబాద్ జిల్లా శారీరక మానసిక ఆరోగ్యానికియోగ మూలాదారమని మహబూబాబాద్ జైలర్ మల్లెల శ్రీనివాసరావు అన్నాడు. ప్రపంచ యోగాదినోత్సవాన్నిపురస్కరించుకునిశనివారంనాడు జైలులో ఖైదీలతో పాటు, అధికారులు యోగా సాధన చేశారు. యోగా సాధకులు వీరస్వామి గత పక్షం రోజులుగా యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రత్యేక యోగా తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా జైలర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి భారతదేశం ఇచ్చిన గొప్ప ఆరోగ్యవరం యోగా అని అన్నాడు. వేల ఏండ్లనాడే పతంజలి యోగ విధివిధానాలను లిఖించాడని కొనియాడారు. ఖైదీల మానసిక పరివర్తనకు, శరీర దారుఢ్యసునికి యోగా దివ్యఔషధం అని అన్నాడు. యోగా అంటే వ్యాయమ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం అన్నాడు. జైల్లో ఖైదీలతో పాటు అధికారులు, సిబ్బంది సైతం ప్రతీరోజూ యోగా సాధనలో పాల్గొంటారని అన్నాడు. ప్రతివ్యక్తి తన జీవితంలో యోగానుభాగంచేసుకొన్నట్లైతేసంపూర్ణారోగ్యాభిలాషు లవుతారాని ఆకాంక్షించారు.



ఇంకా ఈకార్యక్రమంలో సిటిజన్ ఫోరం నాయకులు శంతన్ రామరాజు, జైలు ఉన్నతాధికారులు పట్టేం భిక్షపతి, సదానిరంజన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో యోగా దినోత్సవ వేడుకల





- యోగ సర్వరోగ నివారిణి"
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ.
- పాల్గొన్న జడ్జీలు స్వాతి మురారి, కృష్ణతేజ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ 22**

మహబూబాబాద్ జిల్లా కోర్టులో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొనిజిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ

మన నిత్యజీవితంలో యోగాబ్యాసనాలు చక్కని ఆరోగ్యంతో పాటు మంచి శరీరాకృతిని ఇస్తాయని యోగ సర్వరోగ నివారిణిగా" పనిచేస్తుందని

ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ తెలియజేశారు.

ఈ వేడుకలలో యోగా గురువులు నారాయణ ప్రకాష్, ఉప్పుల శ్రీనివాస్ లు పాల్గొని న్యాయమూర్తులకు, న్యాయవాదులకు,న్యాయశాఖసిబ్బందికి యోగాసనములు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు యోగా దినోత్సవం ప్రాముఖ్యతను, యోగాసనములు వేయడం వలన ఆరోగ్యానికి ఒనగూరు ప్రయోజనములు, ఆహార నియమాలు పాటించవలసిన విధానము మొదలైన వాటి గురించి వివరంగా బోధించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, కోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్, జిల్లాకోర్టు ప్రభుత్వ న్యాయవాది తొర్ణాల నగేష్ కుమార్, సీనియర్ న్యాయవాదులు కొండపల్లి కేశవరావు, కొంపెల్లి వెంకటయ్య, మామిడాల సత్యనారాయణ, ప్రభాకర్, సుభాష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు గ్రామాలలో విస్తరించాలి:జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు గ్రామీణ ప్రాంతాలలో విస్తరించాలని జిల్లా కలెక్టర్ జిల్లా అధ్యక్షులు ఎం హనుమంతరావు అన్నారు శనివారం భువనగిరిలో రెడ్ క్రాస్ జిల్లా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణప్రాంతాలలోనీయువతనురక్తదానంచేయించడం లోప్రోత్సహించాలని,విడివిగారక్తదానాలునిర్వహించాలని పిలుపునిచ్చారు.

**యోగ ప్రతి వ్యక్తికి ఎంతో అవసరం.**

నేడున్న పరిస్థితుల్లో యోగా ప్రతి ఒక్క వ్యక్తికి అవసరమని డిసిపి అక్షాంశ్ యాదవ్ అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ భువనగిరి శాఖ రెడ్ క్రాస్ సంయుక్తంగా ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమాన్ని డిసిపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు, మానసిక ప్రశాంతతోజీవించవచ్చునని పేర్కొన్నారు. భారతదేశంలో పుట్టిన యోగ నేడు ప్రపంచ దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థులకు యువతకు యోగాపై అవగాహన కల్పించాలని కోరారు.జిల్లాలో రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలుగ్రామీణప్రజలకుఎంతోతోడ్పడుతున్నాయని చెప్పారు. రక్తదానాల పట్ల నేటి యువతకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఆర్ట్ ఆఫ్ లీవింగ్ భువనగిరి శాఖ, రెడ్ క్రాస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ నేటి యువత రక్తదానం



చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు ప్రమాద సమయాల్లో ,అత్యవసర సమయాల్లో రక్తం ఎంతో అవసరం పడుతుందని, దానం చేయడంతో మాత్రమే రక్తాన్ని సేకరించవచ్చునని అన్నారు.రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు.

రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ బి లక్ష్మి నరసింహ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించాలని కోరారు స్థలాన్ని కేటాయిస్తే భవనం నిర్మించేందుకు దాతలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇక్కడ భవనాన్ని నిర్మించడం వల్ల బ్లడ్ బ్యాంకు ను ఏర్పాటు చేసి, అటు మెడికల్ కాలేజీ, ఇటు ఎయిమ్స్ తో పాటు జిల్లా ప్రజలకు రక్తాన్ని అందుబాటులో ఉంచే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్థానికప్రజా ప్రతినిధులు పార్టీల నాయకులు ప్రముఖులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా కార్యాలయానికి స్వచ్ఛందంగా తమ భవనాన్ని కేటాయించిన వివేరా హొటల్ సాధినేత సద్ది వెంకటరెడ్డి గారికి ప్రత్యేకంగా



సమావేశం కృతజ్ఞతలు తెలిపింది.

ఈ సందర్భంగా అధిక రక్తదానం చేసిన దాతలను, అధిక సభ్యత్వం నమోదు చేసిన రెడ్ క్రాస్ ప్రతినిధులను, సేవా కార్యక్రమంలో తోడ్పాటు అందిస్తున్న ప్రతినిధులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల మహేందర్రెడ్డి, కోశాధికారి డి అంజయ్య, డివిజన్ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎల్లంకిపురుషోత్తం రెడ్డి జిల్లా డైరెక్టర్లు డాక్టర్.శేక్.హమీద్ పాశ,కే ప్రభాకర్ రెడ్డి,ఎస్ ఎన్ చారి , ఎండి ఖలీల్ , జిల్లా కార్యదర్శి ఎస్వి ఉపేందర్ రావు,డివిజన్ కమిటీ సభ్యులు, ఐలేని రామిరెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు చింతా బాలయ్య, ఉప్పుల రవి, దుర్గం లక్ష్మణ్, మల్లేశం, భాస్కరరావు, గడ్డం శ్రీనివాస్,రెడ్ క్రాస్ జిల్లా పట్టణ ప్రతినిధులు, కందుల శ్రీనివాస్, కుకుటపు చంద్రశేఖర్, స్పందన,లావణ్య, వెంకాయమ్మ సిస్టర్,బండారు జయశ్రీ, కందుల శ్రీనివాస్,చింత పండు రాజు,తాళ్లపల్లి చంద్రశేఖర్,మహమ్మద్జానీ,రత్నాపురం పద్మ,తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# 2014,ఎన్. టి.ఆర్. హౌ సింగ్ ఇప్పటికి పూర్తి కాని పరిస్థితి

- ఇప్పటి కై న న్యాయం చెయ్యండి మహా ప్రభో
- వనగల మల్లేశ్వరావు, జానకమ్మ దివ్యాంగుల ఆవేదన!!



**జనసముద్రం న్యూస్,జూన్ 22:**
అల్లూరి జిల్లా, సచివాలయం 1 కొయ్యురు మండలం శరభ న్న పాలెం గ్రామం లో ము ప్పాయి(,30)ఎన్ టి ఆర్ గృహ పథకం క్రింద ఇవ్వటం జరిగింది అందులో 15మంది గృహస్తులు అప్పులు చేసి పూర్తి చేసియున్నారు. మిగిత 15మంది స్తోమత లేక మధ్యలో ఇల్లు నిర్మాణం నిలిచి పోయిన పరిస్థితి వివరాలు అడిగితె టి. డి. పి. ప్రభుత్వం హయాంలో ఎన్. టి. ఆర్. హౌసింగ్ లో ఇవ్వబడిన గృహాలు ఇప్పటికి పూర్తి కావక పోవటానికి పెండింగ్ బిల్లులు గత ప్రభుత్వం
పట్టించుకో లేదు, ఏ ప్రభుత్వం అయితే
ఈ హౌసింగ్ ప్రారంభం చేశారో మరల అదే టి. డి. పి. ప్రభుత్వం మాత్రమే ఈ యొక్క హెూసింగ్ పెండింగ్ బిల్లులు ఇచ్చి గృహాలు పూర్తి చేసుకోవటానికి సహాయం తో కూడిన న్యాయం చేయాగలదు అని ఇప్పటి ప్రభుత్వం మీద
ముఖ్య మంత్రి నారా చంద్రబాబు మీద నమ్మకం మాకు ఉంది అని దివ్యాంగుల
నమ్మకం వక్త పరుస్తున్నారు.
నడవలేము, పని చేసికో లేము ఇలాంటి మాకు నిలువ నీడ లేక ఇల్లు పూర్తి చేసుకోలేక అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నా పరిస్థితి ఈ హెూసింగ్
తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వచ్చింది కాబట్టి ఈ ప్రభుత్వం మాత్రమే పూర్తి చేయాగలదు అని ఆశ భావం వెక్త పరిచారు. దివ్యాంగులు. మల్లేశ్వరావు, జనాకమ్మ మా యొక్క మొఱ్ఱ,విని మేముగృహనిర్మాణపనులనుప్రారంభంచేసుకోవటాని కిసహాయ, సహాకారలుఅందించాలని పత్రికా ద్వారా ప్రభుత్వమునకు విన్నపం తెలియ జేశారు.

# యాదగిరిగుట్ట డిపో మేనేజర్ వినతి పత్రం...

## తన గ్రామం వలిగొండ మండలం కెరిచి పల్లికి బస్సు ను పునర్ ప్రారంభించుకున్న మహిళా నాయకురాలు మంజుల నాగరాజు

**జనసముద్రం న్యూస్,జూన్ 22,**
**యాదాద్రి భువనగిరి జిల్లా:**
గత కొన్ని రోజులు గా వలిగొండ మండల మహిళా నాయకురాలు మద్దెల మంజుల నాగరాజు, వారి గ్రామ ప్రజల ఆధ్వరంలోలో వారి గ్రామానికి బస్ ను పునర్ ప్రారంభించలని పోరాటం చేస్తున్నారు. దీని గురించి 30.05.2025 రోజు యాదగిరి గుట్ట డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది మరియు 02.06.2025 రోజు ఉప్పల్ డిపో మేనేజర్ గారికి మా గ్రామ ప్రజలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ప్రస్తుతము స్కూల్స్ , కాలేజెస్ ప్రారంభం అయినాయి.. మా గ్రామ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ వర్షాకాలంలో వృద్ధులు మహిళలు ఆసుపత్రులకు వెళ్లడానికి చాలా ఇబ్బందుల పాలు అవుతున్నారు అని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈరోజు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ని తమ గ్రామ ప్రజలు, జంగయ్య,
వనజమ్మ, మల్లయ్య, వెంకటేష్, అశోక్, శ్రీములు, మహేష్, అమరేందర్, జంగారెడ్డి, అలివేల,



రాములమ్మ, పరుశరాములు, ఉమ, బాలమ్మ తో కలిసి తమ ఊరికి బస్సును పునరుద్దించాలని డిమాండ్ చేయగా. యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సోమవారం నుంచి బస్సును పునరుద్ధరిస్తున్నట్టుగా హామీ ఇచ్చారు. తమ ఊరి నాయకురాలు మాజీ సర్పంచ్ మంజుల నాగరాజు యొక్క పోరాటంతో బస్సును పునరుద్దించడం వల్ల గ్రామ ప్రజలు



ఆమెను ఘనంగా సన్మానించారు. డిపో మేనేజర్ ఇక నిర్ణయం పట్ల సానుకూలంగా స్పందించారు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంజుల నాగరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు గ్రామ నాయకులు మహిళా నాయకులు మరియు డిపో మేనేజర్ కృతజ్ఞతలు తెలిపారు.

# పవర్ ప్లాంట్ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**జనసముద్రం న్యూస్ జైపూర్ జూన్ 22:**
అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని క్రికెట్ గ్రౌండ్ లో మాస్ యోగ కార్యక్రమాన్ని శనివారం రోజున ఘనంగా నిర్వహించారు,
అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి సిహెచ్ చిరంజీవి, జనరల్ మేనేజర్ కే శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, యోగ ట్రైనర్ కొండయ్య



వివిధరకాలైన యోగ ఆసనాలు, సూర్య నమస్కారం, ప్రాణయామం చేయించి వాటి యొక్క
ప్రయోజనాలను పాల్గొన్న అధికారులకు ఉద్యోగులకు వివరించారు, యోగ దినోత్సవ వేడుకలను ఉద్దేశించి పవర్ ప్లాంట్ జనరల్ మేనేజర్ కే శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగులు తమ పనిలో, దైనందిన జీవితంలో మానసిక, శారీరకఒత్తిడికిగురవుతున్నారనిఒత్తిడినితగ్గించుకో వాలంటే యోగ సాధన చేయాలని యోగాసనాలు కండరాలను బలోపేతం చేస్తాయని శరీరానికి శక్తిని ఇస్తాయని క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల బరువు తగ్గడానికి శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడానికి యోగా సహాయపడుతుందని అన్నారు, పవర్ ప్లాంట్ ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ మానవుడు తన జీవన విధానంలో యోగాను అలవాటు చేసుకోవాలని ప్రతి రోజు ఒక గంట యోగ సాధనకు కేటాయిస్తే అది ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా డాక్టర్ మెడిసిన్ అవసరాన్ని కూడాతగ్గిస్తుందని పనిలో గాని సొంత నిర్ణయాలలో గాని సాధారణ స్థితిలో వేగంగా సరేనా నిర్ణయాలను తీసుకోగలుగుతామని యోగా సాధన కోసం శరీరం విశ్రాంతి స్థితిలో ఉండి ఇంకా మంచి నిర్ణయాలు తీసుకునే ఆస్కారం ఉంటుందన్నారు,
ఈ కార్యక్రమంలో జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, సిఐఎస్ఎఫ్ కమాండెంట్ చంచల్ సర్కార్, ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, అధికారుల సంఘం బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు పాల్గొన్నారు

# ఎంపిఎల్ సీజన్ - 5 ని ప్రారంభించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.22)**
జనసంద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ విలీనం అయినా మార్పల్లి గూడలో ఎంపిఎల్ సీజన్ - 5ని ప్రారంభించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ముందుగా మార్పల్లి గూడ క్రీడా కారులకు శు భాకాంక్షలు తెలుపుతూ 5వ సీజన్ కి ఆహ్వానం అంధిచినందుకు గాను ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.అనంతరం క్రీడా రంగంలో మార్పల్లి గూడా యువకులు ఉన్నత శిఖరాలు చేయాలనీ కోరుతూ మరోసారి ఎంపిఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్క్రీడాకారులకుశుభాకాంక్షలుతెలుపుతూ, గతంలో గురుకుల్ కళాశాల మైదానంలో అనేక క్రీడాకారులను ప్రోత్సహిస్తు కార్యక్రమలు చేశామని పదవిలో ఉన్న లేకున్నా మంచి పనుల్లో యువతకి అన్నివిధాలా మా ప్రోత్సహం ఎల్లపుడు ఉంటుంది అని తెలుపుతూ ఎంపిఎల్ ఆర్గనైజషన్ చేసినవారికి



క్రిడాకారులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, మార్పల్లి గూడ మాజీ సర్పంచ్ సాయిలు,మాజీ వార్డు సభ్యులు వెంకటరమణ,మాజీ ఉపసర్పంచ్ మాయ నరేష్,మాజీ వార్డ్ మెంబెర్స్ లక్ష్మయ్య సాయి కుమార్,మడ్డిరవి,మాజీవార్డుసభ్యులు వెంకటరమణ,



డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు నాగరాజు,గ్రామఅధ్యక్షుడు అశోక్,యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ్ రెడ్డి,నాయకులు సత్తి రెడ్డి,మాజీ వార్డు సభ్యులు,క్రీడా కారులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ





**జనసముద్రం న్యూస్ కొత్తగూడ జూన్ 22**
కొత్తగూడ మండలంలోని రామన్నగూడెం తండా గ్రామపంచాయతీ పరిధిలో నీ కొరతండలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశానుసారం కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య గారి సూచనలతో శనివారం రోజు కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మంజూరి అయినా ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు పోసి ప్రారంభించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదవారి సొంత ఇంటి కల నెరవేరే విధంగా లబ్ధిదారులకు వారికి ఉండబడిన స్థలంలోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకొనుటకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి మేము రుణపడి ఉంటామని లబ్ధిదారులు కొర్ర రజిత భర్త శ్రీను సంతోషం వ్యక్తం చేస్తున్నారు
ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు గ్రామపంచాయతీ లోని కాంగ్రెస్ కమిటీ సభ్యులు అర్వపల్లి వీరన్న. ఈసం రంగారావు.తేజవత్ దేశ్య. భూక్యరాజు. జాటోత్ బాలు బి రాజు తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న రేడియాలజిస్ట్ డా.దంతూరి పాండు గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.22)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**
హైదరాబాదులోని నోవా హెూటల్ సుమన్ టీవీ డాక్టర్స్ 2025 అవార్డు కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన ఎస్ ఎల్ ఎన్ ఎస్ దయాగ్నొస్టిక్ స్కాన్ సెంటర్ మరియు ఫిటల్ ఇమాజింగ్ డాక్టర్ దంతూరి పాండు గౌడ్ కు ఉత్తమ డాక్టర్ ( రేడియాలజిస్ట్ ) అవార్డును ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అవార్డు అందజేశారు.అనంతరం శు భాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా వారు డాక్టర్ దంతూరి పాండు గౌడ్ మాట్లాడుతూ వైద్య వృత్తి దైవంగా భావిస్తూ రోగులకు అందుబాటులో ఉంటు24గం,365రోజులు వైద్య సేవలు అందిస్తున్న ఏకైక స్కానింగ్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దయాగ్నొస్టిక్ స్కానింగ్ సెంటర్ మరియు సిటీ స్కాన్ సెంటర్ అన్నారు.వచ్చిన రోగులకు తన సమస్యను స్కానింగ్ మిషన్లో చూపిస్తూ క్లుప్తంగా వివరిస్తూ తెలియజేస్తమని,రెండున్నర సంవత్సరాలు గా 24




గంటలు,ఏఒక్కరోజు కూడా తన సేవలు నిలిపివేయలేదని తెలిపారు.దానికి గాను సుమన్ టీవీ డాక్టర్స్ 2025 అవార్డు ను ఉత్తమ డాక్టర్(రేడియోలోజిస్ట్) అవార్డు అందజేశారని తెలిపారు.
నాకుఉత్తమడాక్టర్అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు.నాకు సహకరించిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం పలువురు డాక్టర్స్ శుభాకాంక్షలు తెలిపారు.

# టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను సన్మానించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూన్ 22**
ఉట్నూర్: టిపిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన సుగుణక్కను మహేష్ కుమార్ గౌడ్ శాలువాతోసత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం మహేష్ కుమార్ గౌడ్ ను సుగుణక్క శాలువాతో సన్మానించారు. ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలో రాజకీయ పరిస్థితులు, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు,పార్టీ కార్యక్రమాలపై ఇరువురు కొద్దిసేపు చర్చించారు.

# ప్రిన్సిపల్ సెక్రటరీ ఫైనాన్స్ సందీప్ కుమార్ సుల్తాన్య ఐఏఎస్ ను కలిసిన తెలంగాణ తొలి మాజీ ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్

**జగిత్యాల జూన్ 22,జనసముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**
తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ (ఫైనాన్స్) సందీప్ కుమార్ సుల్తాన్య ఐఏఎస్ మాజీ మంత్రి,తెలంగాణ తొలి ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్,పారిశ్రామికవేత్త ప్రమోద్ అగర్వాల్ తో కలిసి సచివాలయంలోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక రంగ అభివృద్ధి, తదితర అంశాలపై వారు ఆచితూచి చర్చించారు. పారిశ్రామిక ప్రోత్సాహక విధానాలు, పెట్టుబడుల ఆహ్వానం తదితర విషయాల్లో ప్రభుత్వ అభిప్రాయాలు తెలుసుకొని పరస్పర సహకారంతో అభివృద్ధికి తోడ్పడాలని అభిప్రాయపడ్డారు.



ఈ మర్యాద పూర్వక సమావేశం సత్సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా మంచి ప్రేరణగా నిలిచిందని వారంతా పేర్కొన్నారు.

# గంధంపల్లి లో బాయ్స్ హాస్టల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి.

## బయ్యారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసిన మంత్రి.



**జనసముద్రం న్యూస్ జూన్ 22:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీను ఈరోజు గంధంపల్లిలో జడ్పీఎస్ఎస్ జీకే పేట స్కూలు ఆవరణంలోనే సుమారుగా మూడు కోట్ల 45 లక్షల రూపాయల విలువతో బాయ్స్ హాస్టల్ నిర్మించడానికి నిధులు మంజూరు కావడం వల్ల మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మంత్రి పోరిక బలరాం నాయక్ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ మండలంలోని రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు కరెంట్ డిపార్ట్మెంట్ ఏ డి ఏ ఈ అన్ని శాఖల డిపార్ట్మెంట్ అధికారులు హై స్కూల్ యాజమాన్యం పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు పంచాయతీ సిబ్బంది మరియు బయ్యారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కొత్తపేట గ్రామపంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# డిండిలో ఘనంగా యోగా దినోత్సవం





**జనసముద్రం న్యూస్ జూన్ 22: డిండి :-**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా(గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో ప్రజలు యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్సై బోదాసు రాజు మాట్లాడుతూ యోగా విశిష్టతను,యోగా వల్ల కలిగే లాభాలను తెలియజేయడం జరిగింది. యోగా వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రాచీన కాలంలో మన భారత దేశంలోనే పుట్టిన యోగ నేడుప్రపంచంలోసుమారు173దేశాలుఅనుసరిస్తున్నాయని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి వల్ల అంతరించిపోతున్న యోగాను ప్రపంచం మొత్తం పఠించే విధంగా తీసుకురావడం హర్షనీయమని పేర్కొన్నారు. యువకులు,విద్యార్థులు, ప్రజలందరూ కూడా యోగాను తప్పకుండాచేసేవిధంగాకార్యచరణరూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు భయ్యా మల్లయ్య,షిరిడి సాయి దేవాలయ చైర్మన్ పానుగంటి లక్ష్మీనరసింహ, కాయితి పర్వత రెడ్డి,లాలూ నాయక్,బాదమోని శ్రీనివాస్ గౌడ్,ఏ.టి కృష్ణ,దూదిపాల సుజాత, ఎలకుర్తి మల్లేష్,జూలూరి వెంకటేష్,తుమ్మల దామోదర్ రెడ్డి,ఏటి రాధిక,సింకారు సైదా, గుర్రం సురేష్,గాయాల రాఘవేందర్,సాయి గౌడ్, పోలీస్ సిబ్బంది రవి,పద్మ, అనూష,డేవిడ్ మరియు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

# తవ్వారు... మరిచారు.

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా...?
- అధికారుల వైఫల్యమా... ?



**జనసముద్రం న్యూస్ జమ్మికుంట (టౌన్) ప్రతినిధి: జూన్ 22**
కరీంనగర్ జిల్లాలోని గన్నేరువరం మండలం లో గల ప్రాథమికోన్నత పాఠశాల మైలారంలో ఇటీవలే టాయిలెట్స్, కిచెన్ షెడ్ లు మంజూరు కావడంతో పాఠశాల ప్రాంగణంలో గుంతలు తవ్వడం జరిగింది.
15 రోజులు గడిచినప్పటికినీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, విద్యాశాఖ అధికారుల వైఫల్యం మూలంగా మైలారం పాఠశాలలో ఈ దుస్థితి నెలకొందని విద్యార్థులు, తల్లిదండ్రులు వాపోతున్నారు.



ఉపాధ్యాయ సిబ్బంది యురినల్స్, టాయిలెట్స్ వెళ్లాలంటే ప్రమాదకరంగా ఉన్నటువంటి గుంతలు దాటి వాష్ రూం వెళ్లే పరిస్థితి నెలకొంది.
మైలారం ప్రాథమికోన్నత పాఠశాల స్థితిగతులను, పరిసరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.
కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మేడం తక్షణమే స్పందించి పాఠశాల ప్రాంగణంలో జరిగే పనుల జాప్యం పైవిచారణజరిపితగుచర్యలుతీసుకోవాలనిఉపాధ్యాయులు, విద్యార్థులు తమ తమ ఆవేదనను వెల్లడిస్తున్నారు.

# అధికారులను సన్మానించిన హెచ్ఎంఎస్ నాయకులు



**జనసముద్రం న్యూస్ జైపూర్ జూన్ 22:**
సింగరేణి సంస్థ అంతర్గత బదిలీలలో నూతనంగా శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీపై వచ్చిన అధికారులను శనివారం రోజున హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు, అధికారులకు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తప్పకుండా పరిష్కరిస్తామని అధికారులు యూనియన్ నాయకులకు హామీ ఇచ్చినట్టు హెచ్ఎంఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు తిప్పారపు సారయ్య అన్నారు, ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, పొన్నగంటి అశోక్, దుర్గం లక్ష్మణ్, పులి రాజేందర్, రేగుంట సందీప్, వినయ్, నామాల శ్రీనివాస్, వెంకటస్వామి, శ్రీనివాస్, శశిధర్, గణేష్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

- చిన్న పత్రికలను ఆదుకోవాలి
- సమాచార శాఖ కమీషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



**జనసముద్రం న్యూస్ జూన్ 22**
రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక ను కోరారు.
శనివారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుడితాడు బాపురావు, పద్మనాభరావు తదితరులు కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రలో ప్రధానంగా చిన్న పత్రికల యజమానులు, సంపాదకులు, విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను మామిడి సోమయ్య కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. గత సంవవత్సరం కాలంగా ప్రభుత్వం నుంచి రావలసిన ప్రభుత్వ ప్రకటనల బిల్లులు రాకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇంబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదే విధంగా ఆర్ ఎన్ ఐ గుర్తింపు పొంది రెగ్యులారిటీ ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్ చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు తదితర అనేక సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు.
ఈ సమస్యలకు సంబంధించి ఆమె అన్ని విషయాలపై సానుకూలంగా స్పందించారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**జనసముద్రం న్యూస్, భీమారం జూన్ 22:**
11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ను భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు, యోగా దినోత్సవం వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన భీమారం ఎస్సై కే శ్వేత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను జీవన విధానంలో భాగం చేసుకోవాలని, యోగా ద్వారా అనేకమైన లాభాలు పొందవచ్చునని ప్రస్తుత మానవ జీవనవిధానంలో మానవుడు అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నాడని కాబట్టి ప్రతి వ్యక్తి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలని ఉన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం చేయడం లో కృషి చేసిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా జడ్జి శ్రీమతి రత్న పద్మావతి

**జగిత్యాల జూన్ 22,**
**జనసముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**
రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి తేదీ 14.06.2025 శనివారం నాడు నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో 2500 కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు,సిబ్బంది, బార్ అసోసియేషన్ జిల్లా జడ్జి శ్రీమతి రత్న పద్మావతి అబినందించారు.
ఈ రోజు జిల్లా కోర్టు ప్రాంగణం లో ప్రశంసా పత్రాలు అందజేశారు.
**ఈ సందర్భంగా జిల్లా జడ్జి శ్రీమతి రత్న పద్మావతి మాట్లాడుతూ ..**
పోలీస్ అధికారులు,బార్ అసోసియేషన్,కోర్టు సిబ్బందిఎంతో కష్టపడి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని,



లోక్అదాలత్ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు.
గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన బార్ అసోసియేషన్,పోలీస్ అధికారులను,సిబ్బందిని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పని చేయాలని అధికారులను కోరారు.
ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్,అదనపు జిల్లా జడ్జి S. నారాయణ, సెక్రటరీ లీగల్ సెల్ జగిత్యాల వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ,ఇతర న్యాయమూర్తులు,బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు మరియు జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ జూన్ 22:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోపేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు,రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం, కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో 3. కోట్ల20 ఐదు లక్షలతో హాస్టల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు,
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు ఉందని అన్నారు, గతం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని అన్నారు,
మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500, 1వెయ్య కలిపి 4500 ఇందిరమ్మ గృహాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, అనంతరం విడతల వారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు,
రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం రైతు రుణమాఫీ రైతు బీమా రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు, మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపులు నిర్వహణ, ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు చేయడం జరిగిందని,
ఆరు గ్యారెంటీ ల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు,
బయ్యారం మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారురాలు బరిగెల ఉపేంద్ర భర్త ఉపేందర్ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి వారికి నూతన వస్త్ర లను అందజేశారు,
వేగంగా ప్రభుత్వ సూచించిన ప్రకారం ఇంటి నిర్మాణాన్ని చేపట్టి ఆన్లైన్ ద్వారా డబ్బులు జమ చేయడం జరుగుతుందని వారికి సూచించారు,
ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అందులో భాగంగానే కొత్తపేట లో .



మూడు కోట్ల, 25 లక్షల వ్యయంతో వసతి గృహం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయడం జరిగిందని అన్నారు,
మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధికి సహకరించినందుకు మంత్రిగారికి కృతజ్ఞతలు తెలిపారు,
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె వీరబ్రహ్మాచారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, హౌసింగ్ పీడీ రాజయ్య, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ కు మరో అవార్డు



**జనసముద్రం న్యూస్ జైపూర్ జూన్ 22:**
జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ "బెస్ట్ ఎన్విరాన్మెంటల్ ఎక్సలెన్స్ టీమ్ ది ఇయర్ 2025 అవార్డు సాధించింది,
మహారాష్ట్రలోని నాగపూర్ (కౌన్సిల్ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఎక్సలెన్స్) సంస్థ ఆధ్వర్యంలో జరిగిన నాలుగవ జాతీయ పవర్ జనరేషన్ కార్యక్రమంలో అవార్డు కైవసం చేసుకుంది, సింగరేణి సంస్థ సీఎం డి ఎన్. బలరాం మాట్లాడుతూ సింగరేణి సంస్థ చేపడుతున్న పర్యావరణ రహిత చర్యలకు ఈ అవార్డు గుర్తింపు వంటిదని, సింగరేణి సంస్థ ఈ స్ఫూర్తితో తన పర్యావరణ చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ముందుకు పోతుందని తెలియజేస్తూ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి. సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాలుష్య నివారణ చర్యలో భాగంగా సౌర విద్యుత్ ప్లాంట్ నిర్మాణం జైపూర్ సింగరేణి థర్మల్ ప్లాంట్ ఆవరణలో ప్లాంటేషన్ చేపట్టామని కర్బన ఉద్గారాలను తగ్గించడానికి ఎఫ్ జి డి ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నామని తెలియజేశారు, జైపూర్ పవర్ ప్లాంట్ జనరల్ మేనేజర్ కే శ్రీనివాసులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సీఎం డి ఎన్. బలరాం దిశ నిర్దేశంలో, సింగరేణి డైరెక్టర్ డి. సత్యనారాయణ రావు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కృషి వలన పవర్ ప్లాంట్ అభివృద్ధి పథంలో నడుస్తున్నదని, వీరి పర్యవేక్షణలో ఫ్లై యాష్ వినియోగం, నీటి సామర్థ్యం, శక్తిసామర్థ్యం, పర్యావరణ పరిరక్షణలో సాధించిన విజయాలకు విద్యుత్ రంగంలో సింగరేణి సంస్థ అనేక రకాల అవార్డులను అందుకుంటుందని తెలియజేస్తూ, పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఉద్యోగులను అభినందించారు, పవర్ ప్లాంట్ ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ 53 అవార్డులు సాధించడం గొప్ప విషయమని, కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా (డి సల్ఫ రైజేషన్) ప్లాంటును నిర్మిస్తున్నామని దీని ద్వారా ప్లాంట్ నుండి వెలువడే గ్యాస్ నుండి, సల్ఫర్ డై ఆక్సైడ్ ను తొలగించి దానికి లైం స్టోన్ కలపడం ద్వారా అది జిప్సంగా మారుతుందని, తద్వారా క్లీన్ ఎయిర్ మాత్రమే బయటకు వెళ్తూ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని,
ఈ ప్రక్రియలో తయారైన జిప్సంను సిమెంట్ కంపెనీలకు అమ్మడం ద్వారా సింగరేణి సంస్థకు ఆదాయం సమకూర్తుందని అన్నారు, అవార్డును సింగరేణి సంస్థ తరఫున పి వీరబ్రహ్మం (డీజీఎం) అందుకున్నారు

# వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం

## నిర్వహించిన ఎర్రగుంటపల్లి గ్రామ మహిళలు

**జనసముద్రం న్యూస్**
**కోహెడ జూన్ 22:( కోహెడ ప్రసాదరావు)**
గత 15 రోజుల నుండి వర్షాలు పడకపోవడంతో గ్రామదేవతలకు గ్రామీణ మహిళలు జలాభిషేకాలు నిర్వహిస్తున్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ఎర్రకుంటపల్లి గ్రామంలో మహిళలు శనివారం రోజున కట్టెకోల ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామదేవతల అనుగ్రహం కలగాలని కోరుతూ తద్వారా వర్షాలు కురవాలని గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో తలా బిందెడు నీళ్లతో డప్పు చప్పుళ్ళతో గ్రామవీధుల గుండా ర్యాలీగా వెళ్లి గ్రామంలోని ఆంజనేయస్వామి విగ్రహానికి జలాభిషేకం గావించారు. అలాగే గ్రామ దేవతల విగ్రహాలకు జలాభిషేకం చేశారు. భక్తిశ్రద్ధలతో గ్రామదేవతల ను కొలు స్తూ కీర్తి స్తూ నినాదాలు చేస్తూ తలాబిందెడు నీళ్లను విగ్రహాలపై పోసి వర్షాలు కురిసేలా అనుగ్రహించాలని ప్రార్థించారు. గత 15 రోజుల నుండి వర్షాలు కురియకపోవటంతో పత్తి మొక్కజొన్న పంటలు ఎండిపోతుండడంతోపాటు ఇంకా వరి సాగు



సంబంధించిన వ్యవసాయ పనులు ఆరంభం కాకపోవటంతో రైతాంగం దిగాలు పడుతుండడంతో గ్రామా దేవతలు అనుగ్రహించాలని కోరుతూ జలాభిషేకాల్ని చేపట్టినట్లు మహిళలు వెల్లడించారు. వర్షాలు సరైన సమయానికి కురవాలని రైతు సంబరంగా వ్యవసాయం చేసుకోవాలని ఈరోజు ఎర్రగుంటపల్లి గ్రామం లో గ్రామ దేవతలు పోచమ్మ, హనుమాన్ దేవాలయం లో గ్రామ మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మొన్న 15 రోజుల క్రితం వర్షం పడటం తో రైతు ఎంతో సంబర పడి విత్తనాలు నాటారు. కానీ మళ్ళీ వర్షం పడక పోవడం తో రైతులకు నష్టం జరుగుతుంది. అందుకే గ్రామ దేవతలు, హనుమాన్ లకు గ్రామ మహిళలు పూజలు చేసి జలాభిషేకం చేశారు

## నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష కొరకు పోరాడిన గొప్ప ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి.



మిర్యాలగూడ పట్టణం. జూన్ 22.(జనసముద్రం న్యూస్):
తెలంగాణ సిద్ధాంతకర్త మలిదశ రాష్ట్ర సాధన ఉద్యమ రూపశిల్పి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి అన్నారు,ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఇట్టి సందర్భంగామాజీశాసనసభ్యులుతిప్పనవిజయసింహా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం
అనునిత్యం పరితపించి తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి మలిదశ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచి నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష కొరకు పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని ఇతరుల పాలనలో యాచించుకున్న మనం మన పాలనాలో శాసిస్తాం అని విద్యా,వైద్యం ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని చెరువులను పునరుద్ధరించి పల్లెలను పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలం చేయాలని ఆకాంక్షించి తెలంగాణసాధనలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఉద్యమ స్ఫూర్తి మరువలేనిదని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి,అన్నబిమోజు నాగార్జున చారి,ఎండి ఇలియాస్ ఖాన్,ఎండి మాజీద్,పిన్నబోయినశ్రీనివాస్‌యాదవ్,ఐల వెంకన్న, సాధినేనిశ్రీనివాసరావు,గుడిసెదుర్గాప్రసాద్, నల్ల గంతుల నాగభూషణం,ఎండి షోయబ్‌ఖాన్, జక్కనాగేశ్వరరావు,గంటశ్రావణ్‌రెడ్డి,పందిరివేణు, గంగుల బిక్షం,చందుయాదవ్,పరిమిరామవతారం, ఆంజనేయులు,దోనేటిసైదులు,ఎలగుబెల్లినాగరాజు, అశోక్ రెడ్డి,చదుర్ల శ్రీనివాస్,కనకయ్య,అరుణ్ కుమార్,సంతోష్ రెడ్డి,నేరెళ్ల శివ,కొర్ర పిడత లింగరాజు,షేక్‌ఫయాజ్,కంపసాటిమధుసూదన్,దుర్గయ్య,ధనావత్ శంకర్ నాయక్,మద్దెల విక్టర్,సైదా నాయక్,బాణవత్‌సైదానాయక్,నెహ్రూనాయక్,ఎంపీటీసీవీటి,మాలావత్‌రవీందర్‌నాయక్,ఎలకని రమణ, సూర్య నాయక్,రమావత్ మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలను ఆదరించండి-దానధర్మాలు చేయండి-అల్లా ఆశీస్సులు పొందండి జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మదరసా నిర్వాహకులు క్వారీ అబ్దుల్ సుభాన్





ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జూన్ 22:
ఒంటిమిట్ట చెరువు కట్ట సమీపంలోని మలకాటి పల్లి వద్ద ఉన్న మద్రాసాలో శనివారం నాడు అనాథలకు, పేదలకు,వృద్ధులకు,వికలాంగులకు,పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఒంటిమిట్ట, సిద్ధవటం, నందలూరు, గ్రామాల నుండి, మసీదుల్లో పనిచేసే ఇమామ్, మౌజన్లు, నిరుపేదలు వికలాంగులు ప్రభుత్వం ద్వారా ఎటువంటి ఆదరణ లేని వారు పింఛన్లు రానివారు హాజరయ్యారు, వీరికి,1000, 500, రూపాయలు, నగదును అందజేయడంతో పాటు అనారోగ్యంతో ఉన్న బాధితులకు ఆయుర్వేద మందులు ఉచితంగా అందజేశారు
ఈ సందర్భంగా జామియానూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మధురసానిర్వాహకులు ఆయుర్వేద వైద్యులు క్వారీ అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న అభాగ్యులను పేదలను వృద్ధులను ఆదరించి వారికి దానంచేయాలనిపేదలకష్టాలను అర్థం చేసుకోవాలని కులమతాలకు అతీతంగా దానధర్మాలు చేయడం వల్ల ఆ భగవంతుని (అల్లా) ఆశీస్సులు మీ వెంట ఉంటాయని ఆయన అన్నారు దాతల సహకారంతో ఆ అల్లా దయవల్ల నా తుది శ్వాస వరకు ఈ పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తానని అన్నారు ప్రస్తుత సమాజంలో మానవత్వం విలువలు మరింత అవసరమైన సందర్భంలో ప్రజలను దానధర్మాల పట్ల ప్రేరేపించేందుకు పేదలకు, దివ్యాంగులకు సేవ చేయడమే పరమ భాగ్యంగా భావించాలని తద్వారా (అల్లా) ఆ భగవంతుని యొక్క ప్రసన్నం పొందుతారని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి ముందుకు సాగాలని ప్రతిరోజు ఐదు పూటల దైవ ప్రార్థన చేస్తూ మంచి నడవడికతో మానవతా విలువలు పెంపొందించేలా సమాజంలో జీవించాలని కోరుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సుకూర్మియా, ఇమాములు మౌజన్, వృద్ధులు అనాథలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు భోజన సదుపాయం ప్రారంభించిన శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్..





మిర్యాలగూడ పట్టణం.జూన్ 22.(జనసముద్రం న్యూస్):
లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ సహకారంతో 99 రోజులపాటు గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ హాజరై ప్రారంభించారు,అనంతరం మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణం మరియు పరిసరగ్రామాల నుండి విద్యార్థులు గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడం సంతోషకరంగా ఉందని అలాగే విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వారు రైస్ మిల్లర్స్ సహకారంతో భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమని విద్యార్థిని విద్యార్థులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యి అనుకున్న లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు,అనంతరం శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ ని లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.
ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు యనగండ్లలింగయ్య,ట్రెజరర్‌బియంనాయుడు,సీనియర్ లీడర్ ఏచూరి మురహరి,భాగ్యలక్ష్మి,క్యామ వెంకటేశం,కర్ర రాంరెడ్డి,సామ శ్రీనివాస్,మిట్టపల్లి విజయ్ భాస్కర్,శంకర్ రెడ్డి,లయన్స్ క్లబ్ సభ్యులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు

( జనసముద్రం న్యూస్.
ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )
ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవవేడుకలు ఘనంగా జరిగాయి. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ఎన్ ఎస్ ఎస్ చైర్మన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ,యోగా అనగా ఐక్యం అని,శరీరము, మనసు,ఆత్మలను ఐక్యం చేసేదే యోగా అని నిర్వచించారు.
ప్రపంచ యోగా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిందని, అందుకు ప్రధాన కారకులు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని చైర్మన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య ప్రకటించారు.
అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ మాట్లాడుతూ,యోగా ద్వారాఅన్ని శరీర భాగాలు సక్రమంగా పనిచేస్తాయని అన్నారు.మానసిక, శారీరక ఉల్లాసాలు యోగా ద్వారానే కలుగుతాయని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న అన్నారు.అనంతరం సూర్యనమస్కార ఆసనాన్ని సిబ్బందితో పాటు విద్యార్థులతో చేయించారు కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు,అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## రైజింగ్ హైస్కూల్లో ఘనంగా అంతర జాతీయ యోగ దినోత్సవం



( జనసముద్రం న్యూస్.
ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో రైసింగ్ హైస్కూల్లో అంతర జాతీయ యోగా దినోత్సవం పురస్కరించియోగ కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి యోగ ఇన్స్ట్రక్టర్ కస్తూరి రాజన్న, ఆధ్వర్యంలో రైజింగ్ హైస్కూల్లో పిల్లలతో యోగా స్నానాలనుచేయించారు.
యోగ వల్ల శారీరక,మానసిక ఆరోగ్యానికి ఎన్నో ఉపయోగాలున్నాయి. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది, ఏకాగ్రతను పెంచుతుంది, శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది,శరీర దృఢత్వాన్ని పెంచుతుంది మరియు నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది.అని వివరించారు. కార్యక్రమంలో రైసింగ్ స్కూల్ కరస్పాండెంట్ కూడేలా రాజేంద్ర ప్రసాద్, మాట్లాడుతూ శరీరక మానసిక ఆరోగ్యానికి అందించే అద్భుత ప్రక్రియ.శరీరాన్ని ఎలా వంచాలో, ఎలాశ్వాస,తీసుకోవాలోఅని యోగాలో చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూడేల లిఖిత, డైరెక్టర్‌షానవాజ్‌బేగం,చిప్పమోహన్,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు వేరుశెనగ విత్తనాల పంపిణీ చేసిన టీడీపీ యువనేత నిశ్చల్ నాగిరెడ్డి.

రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 22
అన్నమయ్య జిల్లా, రాయచోటి మండలం, ఎమ్మాడపల్లె గ్రామంలో రైతులకు వేరుశెనగ విత్తనాలను పంపిణీ చేసిన, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు, టీడీపీ లియువనేత నిశ్చల్ నాగిరెడ్డి రైతుల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు
ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు



## ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి ఎంఈవో కి వినతిపత్రం అందచేసిన విద్యార్థి సంఘాల నాయకులు



దామరచర్ల మండలం.జూన్ 22.(జనసముద్రం న్యూస్):
ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడిని అరికట్టి పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు అధిక భారం కాకుండా చూడాలని బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు,ఇట్టి సందర్భంగా మండల కేంద్రంలో ఎంఈవో బాలాజీ నాయక్ కి వినతిపత్రం అందజేశారు,అనంతరం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జిడయ్య యాదవ్ మరియు టిఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరంగి సురేష్ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలని ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు,దుస్తులు,టై,బెల్టుల అమ్మకాలపై ఉక్కు పాదం మోపాలని ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల కోసం సామాన్య ప్రజలను జలగల వలె పిడుస్తున్నారని కావున అధికారులు ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు లావూరి రంగానాయక్,మహేష్,సాయి,అశోక్,రమేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న ఎస్కే బిఆర్ కాలేజీ లో మెగా జాబ్ మేళా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి ఆహ్వానం

జనసముద్రంన్యూస్, జూన్ 22, మాచర్ల, వెల్దుర్తి :
పల్నాడు జిల్లా లో నిరుద్యోగిత ను తగ్గించేందుకు వరల్డ్ వెబ్ బీయింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన ఎస్కే బిఆర్ కాలేజీ లో ఉదయం 9గం.లకు మెగా జాబ్ మేళా జరుగనుంది. ఈ కార్యక్రమానికి మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనాలని అక్కిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సాంబేలు శాంతిబాయి శనివారం ఆహ్వానించారు. 9885398475 నెంబర్ కి కాల్ చేసి జాబ్ మేళా కోసం నమోదు చేసుకోవాలని శాంతిబాయి తెలియజేశారు.



## యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం తహసిల్దార్ కె.వెంకటేశ్వరరావు



పుల్లలచెరువు ,జనసముద్రం న్యూస్ జూన్22:
యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటారని తహసిల్దార్ కె.వెంకటేశ్వరరావు అన్నారు.
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలకేంద్రమైన పుల్లల చెరువు లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల లో అంతర్జాతీయ 11వ యోగాంధ్ర కార్యక్రమాన్నీ శనివారం నిర్వహించారు.యోగాలో భాగంగా ఆసనాలను వేశారు.
ఈ సందర్భంగాతహసిల్దార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, శారీరక,మానసిక ఆరోగ్యాన్ని సాధించడంలో యోగా కీలకపాత్ర పోషిస్తుంద న్నారు.ఆధునిక జీవన శైలి లో ఉత్పన్నమవుతున్న ఒత్తిడి ని తగ్గించడంలో యోగా ఆయుధంలా పనిచేస్తుందన్నారు.యోగా తో శారీరక ఆరోగ్యం తో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులను అడుపుచేసేందుకు వీలుంటుందన్నారు.రోజు ఒక గంటపాటు యోగా చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు.ఈ సందర్భంగా యోగాసనాలు,ప్రాణాయామం,సూర్య నమస్కారాలు చేశారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రభుజీ,ఎంపిటిసి మెడికొండ రాధాకృష్ణ, విద్యాకమిటీ చైర్మన్ కొలుకులూరి.కృష్ణయ్య, జనసేన నాయకులు దాసి.వెంకటేశ్వరరావు,ఉపాధ్యాయులు,విద్యార్థులు, టిడిపి నాయకులు,గ్రామస్థులు,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 101- మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం నందు ఎలక్ట్రికల్ రోల్ రిజిస్ట్రేషన్ అధికారితో సమావేశం. సమావేశంలో పాల్గొన్న తాసిల్దార్ కిరణ్ కుమార్.

జనసముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో ) జూన్ 22.
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు మాచర్ల తాసిల్దార్ వారి కార్యాలయంలో ది.21.06.2025 నాడు మధ్యాహ్నం 12:30 నిమిషములకు ఎలక్ట్రికల్ రోల్ రిజిస్ట్రేషన్ అధికారి వారి అధ్యక్షతన 101 - మాచర్ల అసెంబ్లీ నియోజవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ లు మరియు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో అలాగే మాస్టర్ ట్రైనర్స్ తోటి సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశం నందు అనేక అంశాల పట్ల చర్చించడం జరిగింది. ముఖ్యంగా పోలింగ్ బూతులకు సంబంధించిన వాటికున్న సదుపాయాలు ఇతర అంశాలు, అలాగే 1200 ఓట్లు మించి ఉన్న పోలింగ్ బూతులను పరిశీలించటం జరిగింది. అలాగే వేరే ప్రాంతంలో ఉంటూ పోలింగ్ బూతులకు దూరంగా ఉంటున్న వారు ఎవరైనా ఉన్నారా అని అరా తీయడం జరిగింది. రానున్న రోజుల్లో మాస్టారు ట్రైనర్స్ చే బిఎల్ఓ లకు ట్రైనింగ్ ఇప్పించటం ఇతర అంశాల గురించి చర్చించారు. ఈ సమావేశం అనంతరం మాచర్ల అర్బన్ కు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను ఎలక్ట్రికల్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారితో పాటు మాచర్ల తాసిల్దార్ మరియు మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించటం జరిగింది.



## తైక్వాండో పోటీలకు ఎంపికైన విద్యార్థికి ఖర్చుల నిమిత్తం ఐదు వేలు ఆర్థిక సాయం అందజేత



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్లు జరుగుతున్న నేషనల్ తైక్వాండో పోటీలో సెలెక్ట్ అయి పాల్గొనబోతున్న భూసరపు వెంకటేష్. ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ మాజీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్. వారు మాట్లాడుతూ.. ప్రజాసేవ ఆపదలో అవసరం ఉన్న వారికి నేనున్నాను అంటూ దాతృత్వం చాటుతున్న మన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం గారిని ఆదర్శంగా తీసుకొని నేషనల్ తైక్వాండో పోటీలలో పాల్గొనబోతున్న భూసారపు వెంకటేష్ తండ్రి శ్రీనివాస్ లకు ఖర్చుల నిమిత్తం 5 ఐదువేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సునీల్, బుర్ర హరీష్ గౌడ్ భూసారం శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన.





( జనసముద్రం న్యూస్.
ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )

మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, మాజీ సింగిల్ విండో చైర్మన్, మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర్ రావు.
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా నియమితులైన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించి, డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో తనకు కేటాయించిన చాంబర్ లో ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## యోగాంధ్ర 11వ అంతర్జాతీయ దినోత్సవం





చిలమత్తూరు జనసముద్రంన్యూస్ జూన్ 22

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల అభివృద్ధి అధికారి రమణమూర్తి ఆదేశాల మేరకు వీరాపురం గ్రామ సచివాలయం నందు యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.
అదే విధంగా యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగా శిక్షకులు నిత్య జీవితంలో యోగా ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ప్రజలు ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో యోగా ను ఒక భాగం చేసుకోవాలని సూచించారు.
అలాగే ఈ కార్యక్రమం నందు సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి, గ్రామ సమైక్య మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, గ్రామ వార్డు మెంబర్ సూర్యనారాయణ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు ఆశా వర్కర్లు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొనియోగాంధ్రకార్యక్రమాన్నిఘనంగా నిర్వహించడం జరిగింది.

## స్వయంగా చెక్కులను అందజేసిన శాసనసభ్యులు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి
జూన్ 22 ద్వారకాతిరుమల

గోపాలపురం మండలం బీమోలు చిట్యాల గోపాలపురం మరియు కొవ్వూరు పాడు గ్రామాల్లో పర్యటించి వైద్యం చేయించుకున్న వారి కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎమ్మెల్యే చొరవతో వచ్చిన చెక్కులను స్వయంగా శాసనసభ్యులైనా మద్దిపాటి వెంకట రాజు ఇంటికి వెళ్లి చెక్కులను అందజేశారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు



## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
## కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీను నాయక్



వెల్దండ,జూన్,22(జనసముద్రం న్యూస్)

మండల పరిధిలోని పోచమ్మ గడ్డ దుబ్బ తండలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శనివారం మంజూరైన ఇండ్లకు కాంగ్రెస్ నాయకులు ముగ్గ పోయడం జరిగింది, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు శీను నాయక్ మాట్లాడుతూ పేదల కలను సహకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు,
ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజలలో సంతోషాన్ని నింపడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని అన్నారు,ఈకార్యక్రమంలోపంచాయతీకార్యదర్శి నవనీత, దేశనాయక్, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్22

అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం హుజురాబాద్ మండల శాఖ తరపున పెద్దపాపయ్య పల్లె గ్రామంలో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాముల కుమార్ , జిల్లా నాయకులు తాజా మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ , సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి , సర్వోత్తం రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి మోడేపు వినయ్, ఉపాధ్యక్షుడు ముప్పు మహేష్, రాష్ట్ర బిజెవైఎం నరేడ్ల నాయకులు ప్రవీణ్ రెడ్డి ,ఇతర మండల నాయకులు రావుల శ్రీనివాస్ , దేవా గౌడ్ , పూర్ణచందర్, సహదేవ్, బీజేపీ బూత్ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..




fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# పని ఒక్కటే - శిలాఫలకాలు నాలుగు

- నిధులు ఒక్కటే - నలుగురు మంత్రులు శంఖుస్థాపన
- మంత్రులు వచ్చుడేనా..? - పని జరిగేనా..?

జనసముద్రం న్యూస్ జూన్ 22

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామంలో ఒకే పనికి నాలుగు శిలాఫలకాలు నలుగురు మంత్రులు శంఖుస్థాపన చేసిన విచిత్ర ఘటన చోటు చేసుకుంది.
గత సంవత్సరంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో 1)లక్ష్మీ నరసింహాపురం నుండి అనంతారం, 2)గొల్లగూడెం నుండి అనంతారం బిటి రోడ్ , 3) లక్ష్మీ నరసింహాపురం నుండి గౌరారం వరకు బిటి రోడ్ మరియు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం 07-10-2023న గత ప్రభుత్వంలోని స్థానిక జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్ ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో 1750( అంచనా విలువ) లక్షలతో శంకుస్థాపన చేశారు. తరువాత 2023 నవంబర్ లో జరిగిన ఎలక్షన్లో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రస్తుత స్థానిక ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య
1) లక్ష్మీనరసింహాపురం నుండి గౌరారం వరకు బిటి రోడ్ మరల అదే పనిని నిధుల పేరు (సిఆర్ఆర్) మార్చి 20/03/2025న ప్రస్తుత కాంగ్రెస్ పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కతో 300(అంచనా విలువ) లక్షలతో శంకుస్థాపన చేపించారు.
రెండు నెలల అనంతరం 13/05/2025న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
1) గొల్లగూడెం హై లెవెల్ బ్రిడ్జ్ ఎస్టీఎస్డిఎఫ్ నిధుల పేరుతో 700(అంచనా విలువ)శంకుస్థాపన చేశారు.
సరిగ్గా నెల గడవకముందే
మళ్ళీ అదే పనిని 21/06/2025 నేడు ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులతో
1) హై లెవెల్ బ్రిడ్జ్ 700(అంచనా విలువ)లక్షలతో
2) గోల్లగూడెం నుండి అనంతారం వరకు బిటి రోడ్ 225(అంచనా విలువ) లక్షలతో రాష్ట్ర రెవెన్యూ , పౌర సంబంధాల సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేస్తున్నారు. దీని అర్థం ఒకే పనిని పేపర్లో పేరు కోసమో... రానున్న రోజులలో స్థానిక ఎన్నికలలో ఎత్తుగడ కోసమో...
మంత్రుల రాకడ పోకలను అడ్డుపెట్టుకొని ప్రజలను పిచ్చివాళ్ళని చేద్దామనా..? లేక ప్రజా సొమ్మును దుర్వినియోగం చేయడానికా..?
ఇలా మండలంలో ఒకే పనిని విభజించి పాలించు అన్న చందంగా చిత్ర విచిత్రంగా లెక్కలను మారుస్తూ అంచనాన్ని మారుస్తూ పబ్బం గడుపుకునే కార్యక్రమం జరుగుతుంది తప్పా... పని మాత్రం జరగడం లేదు.
సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బయ్యారం చెరువుకు నీటిని తరలించాలని అప్పుడున్న టిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతుల కోసం కేంద్రాన్ని కోరగా అన్ని అనుమతులు లభించిన , దానిని పక్కనపెట్టి కొత్త పుంతలు కొత్త లెక్కలతో నియోజక వర్గ ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజల గుసగుస.
ప్రస్తుత పర్యటనలో ఉన్న రెవిన్యూ,సమాచార శాఖ మంత్రికి ఈ సమాచారం లేదా లేక నాయకులు తెలియపరచలేదా.. అధికారులు ఉన్నట్లా లేనట్లా అన్న చందంగా ప్రస్తుత పరిస్థితి ఉంది.. కాంగ్రెస్ వారు ఒకే పనికి ఎమ్మెల్యే, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం, రెవెన్యూ సమాచార శాఖ మంత్రి గారిని ప్రజల సొమ్ముతో పిలిపిస్తూ ప్రజల సొమ్ముని దుర్వినియోగం చేస్తున్నారు. ఇది కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలని మభ్యపెట్టడానికి, దీనివల్ల ప్రజల సొమ్ము ,మంత్రుల విలువైన సమయం అంతా వృథా అవుతుందని మండలం ప్రజల అభిప్రాయం.
మూడు నెలల కాలంలోనే ఒకే పనికి ఒకే ప్రభుత్వంలోని ముగ్గురు మంత్రులు శంఖుస్థాపన చేయడం కొసమెరుపు.




## సింగారం గ్రామపంచాయతీలో అంబేద్కర్ కు అవమానం.
## అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ నిర్వహించకుండా వెనుదిరిగిన మంత్రి పొంగులేటి.

జనసముద్రం న్యూస్ జూన్ 22

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారం పంచాయతీలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేయకుండా వెళ్లిపోయిన మంత్రి పొంగులేటి శ్రీను ఎంతో ఆశతో ఎదురు చూసిన సింగారం పంచాయతీ గ్రామ ప్రజలకు నిరాశ ఎదురయింది ఉదయం నుంచి మంత్రి పొంగిలేటి మా గ్రామాన్ని పర్యటించి మా దేవుడైన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి వెళ్తారని ఆశపడ్డాం కానీ విగ్రహ ఆవిష్కరణ చేయకుండానే వెళ్లిపోయారు అంబేద్కర్ గురించి పుస్తకాలలోని గొప్పగా చెప్పుకోవడం జరుగుతుంది కానీ ఆచరణ మాత్రం జరగడం లేదు ఈరోజు మంత్రి పర్యటనలో భాగంగా



గంధం పల్లి లో బాయ్స్ హాస్టల్ ప్రారంభించి పక్కనే ఉన్న సింగారం రెండు కిలోమీటర్ల దూరంలో ఉండగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించకుండా అవమానించిఅంబేద్కర్అభిమానులను నిరుత్సాహపరిచారు ఇలా చేయడం ఎంతవరకు కరెక్ట్ కాదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు అంబేద్కర్ అభిమానులు నిన్న రాత్రి వేరే అంబేద్కర్ విగ్రహం కూడా పెట్టాలని ప్రయత్నం చేయగా ఒక ఊరిలో రెండు విగ్రహాలు పెట్టకూడదని కొంతమంది పెద్దలు రేపు మంత్రిగారితో ప్రారంభోత్సవం చేసుకుందామని ఒకే నిర్ణయంతో రెండో విగ్రహాన్ని ఆపివేయడం జరిగింది కానీ మొదటి విగ్రహ ఆవిష్కరణజరగకపోవడం వల్ల ఎంతో నిరుత్సాహానికి గురయ్యారుఇలాఅంబేద్కర్విగ్రహాన్నిఆవిష్కరించ కుండా మంత్రి పొంగులేటి వెళ్లిపోవడం చాలా అవమానకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.




## కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ విద్యానందిస్తాం:-ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**జనసముద్రంన్యూస్ :లక్షెట్టిపేట: జూన్ 22:**

కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ విద్యానందిస్తామని,, విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంవిద్య,వైద్యానికిఅధికప్రాధాన్యతనిస్తుందన్నారు. కార్పొరేట్ స్కూల్స్, కాలేజస్ లలో లేనటువంటి మౌళిక సదుపాయాలతో కూడిన భవనాలు నిర్మిస్తున్నామన్నారు.

తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా నిలిచేలా లక్షెట్టి పేట్ భవనాన్ని నిర్మించడమే కాకుండా నాణ్యమైన విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.

సుమారు 1000 కి పైగా విద్యార్థులు ఈ ఏడాది అడ్మిషన్స్అయ్యేలాప్రయత్నంచేయాలని ఉపాధ్యాయ, అధ్యాపకులకుసూచించారు.కేవలంబిల్డింగ్ నిర్మాణమే కాకుండా నిష్ణాతులు అయినా టీచర్స్, లెక్చరర్స్ ఆధ్వర్యంలో విద్యా బోధన ఉంటుందని



హామీ ఇచ్చారు. అంతేకాకుండా త్వరలోనే హాస్టల్ సౌకర్యం కూడా అందుబాటులోకి తెస్తామన్నారు. రాబోయే రోజుల్లో నీట్, ఐఐటీ, జె ఈ ఈ లాంటి పోటీ పరీక్షలకు విద్యార్థులు ప్రిపేర్ అయ్యేలా కోచింగ్ కూడా ఏర్పాటు చేస్తామని వివరించారు. అంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి పనులు వేగవంతం చేయాలని సూచనలు చేశారు. వచ్చేనెల3న ఆసుపత్రి భవనం ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,నాయకులు నాగభూషణం, ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, గడ్డం త్రిమూర్తి, పూర్ణ చందర్ రావు,చింత అశోక్, పింగళి రమేష్,ఆరీఫ్, వెంకటస్వామి గౌడ్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్పార్టీకార్యకర్తలుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం



**జనసముద్రం న్యూస్, కోహెడ జూన్ 22: (కోహెడ ప్రసాదరావు )**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా కోహెడ మండలం లో శనివారం ప్రజలు యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భముగా పలువురు వక్తలు మాట్లాడుతూ యోగా విశిష్టతను,యోగా వల్ల కలిగే లాభాలను తెలియజేయడం జరిగింది.యోగా వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని,ప్రాచీన కాలంలో మన భారత దేశంలోనే పుట్టిన యోగ నేడు ప్రపంచంలో సుమారు 173 దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి వల్ల అంతరించిపోతున్న యోగాను ప్రపంచం మొత్తం పఠించే విధంగా తీసుకురావడం హర్షనీయమని పేర్కొన్నారు.

యువకులు,విద్యార్థులు, ప్రజలందరూ కూడా యోగాను తప్పకుండా చేసే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే కోహెడ మండల కేంద్రానికి చెందిన పేర్యాల చొక్కా రావు గత 20 ఏళ్లుగా యోగా చేస్తూ చక్కటి ఆరోగ్యంగా ఉన్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. యోగ ఔత్సాహికులు ఉంటే తాను ఉచితంగా నేర్పడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

## గంగారం లో అంతర్జాతీయ యోగ డే

**జనసముద్రం న్యూస్ జూన్ 22 :**

గంగారం మండల కేంద్రము లోని రేపల్లేవాడ జీపీఎస్ మోడల్ పాఠశాలలో అంతర్జాతీయ యోగ డే ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముడిగ రాంచందర్ ఆధ్యర్యంలో విద్యార్థులతో కలిసి యోగ డే ను యోగ ఆసనాలు వేసి యోగ డే ను నిర్వహించారు.యోగ శారీరక.మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందని చిన్నారులు యోగ సాధనను బాల్యం నుంచే అలవర్చుకోవాలని చూచించరు గంగారం కేజీబివి లో పాఠశాల ఎస్ వో సుజాత.పద్మ ల ఆధ్యర్యంలో విద్యార్థులతో యోగ ఆసనాలువేసిఅంతర్జాతీయయోగడేనునిర్వహించారు. ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కల్తీ కాంతారావు వార్డెన్ సువర్ణ పాక పాపారావు ల ఆధ్యర్యంలో విద్యార్థినిలు చేత యోగ ఆసనాలు వేయించి యోగ డే ను నిర్వహించారు భూర్కావాని గుంపు పాఠశాలలో ఉపాధ్యాయులు ఆధ్యర్యంలో విద్యార్థుల చేత యోగ ఆసనాలు వేయించి యోగ డే



ఘనంగా నిర్వహించారు

## కుట్టు మిషన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**- ఒంటరి మహిళలకు స్వయం ఉపాధిగా తమ తమ కష్టంతో వారు జీవనం సాగించవచ్చు**
**- మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.22)**
**జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

నాగారంలోని ప్రభుత్వ మైనార్టీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ ల పంపిణి కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్, తోటకూర వజ్రెష్ యాదవ్,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజిబ్ బుద్దీన్ లతో కలిసి పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా పథకం కింద మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు 200 ఉచిత కుట్టు మిషన్లు మంజూరు అయిన సందర్భంగా నాగారంలోని ప్రభుత్వ మైనార్టీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ ముస్లిం మహిళలకి మరియు





విలీనం అయినా గ్రామల మొయినార్టీ మహిళలకు 21 కుట్టు మిషన్ లు అందజేసమని అని,రానున్న రోజుల్లో మిగిలిన వారికీ కూడా మిషన్ అందిస్తాం అని,తెలుపుతూ పేద మరియు ఒంటరి మహిళలకు స్వయం ఉపాధిగా తమ తమ కష్టంతో వారు జీవనం సాగించొచ్చు అని,ఇంతటి అద్భుతమైన ఆలోచనతో కుట్టు మిషన్ అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలుపుతూ,మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంగా మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు 200 కుట్టుమిషన్లు అందజేస్తామని తెలిపారు.

ఈ య్నొక్క పథకం ద్వారా వృత్తిపరమైన



నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు,స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు అవకాశంలభిస్తుంది. ముఖ్యంగానిరుద్యోగ మహిళలు దీని ద్వారా లబ్ధి పొందుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, కీసర గుట్ట ఆలయ ధర్మకర్తల అమర్,డీసీసీ కార్యదర్శిఉల్లిఆంజనేయులు,ఉపాధ్యక్షుడు నాగరాజు, మాజీ వార్డు సభ్యులు వెంకటరమణ,వెంకట్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,యూత్ వైస్ ప్రసిడెంట్ రఫిక్,మొయినార్టీ సీనియర్నాయకులుఖయ్యూమ్,నాయకులురఫీ, రెహ్మాన్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram